# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.31-10-2022 సోమవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది. 22-10-2022. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/276- ది.17-08-2022 బుధవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/277- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/278- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 40వ డివిజన్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు RTC వర్క్ షాప్ రోడ్డులో MRO కార్యాలయం నుండి సీతారామయ్య వీధి వరకు ఉన్న కచ్చా డ్రైన్ వలన వర్షాకాలంలో మురుగు నీరు రోడ్డు మీదకు వస్తుంది. ఇందువలన ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కావున నూతన strom వాటర్ డ్రైన్ నిర్మాణము కొరకు అంచనాలు తయారు చేయవలసినదిగా అధికారులు ఆదేశించినారు.

కావున, అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR-23 రేట్ల ప్రకారము రూ.76,33,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the Work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | 40వ డివిజన్ లోని RTC వర్క్ షాప్ రోడ్డులో MRO వారి కార్యాలయం నుండి సీతారామయ్య వీధి వరకు నూతన RCC Strom వాటర్ డ్రైన్ నిర్మించుట గురించి. డ్రైన్ పొడవు: 400.00mt. | 76.33 |
| | మొత్తము: | 76.33 |

అంచనా విలువ రూ.76,33,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-117141/2022)

4/279- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు షాపులను లీజుకు కేటాయించునపుడు మరియు 3 సంవత్సరముల లీజు కాల పరిమితి ముగిసిన తదుపరి లీజు రెన్యువల్ చేయునపుడు అద్దెను నిర్ణయించు విధానము నిర్దేశిస్తూ జారీ చేసిన G.O.Ms.No.56, **M.A & U.D.**Department dt.05-02-2011ను గౌరవ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు వారు W.A.No.676/2017 కేసులో ది.16-06-2017న వెలువరించిన తీర్పు నందు A.P. Municipalities (Regulation of Receipts & Expenditure) Rules, 1968 నందలి Rule-12 (4) కు G.O.Ms.No.56, MA&UD Department, dt.05-02-2011 నందు జారీ చేసిన సవరణలు మునిసిపల్ కార్పోరేషన్ కి వర్తించవని ఉత్తర్వులు జారీ చేసిననందున సదరు G.O నందు జారీ చేసిన ఉత్తర్వులకు పూర్వము అనుసరించిన విధానము ప్రకారము అనగా, 1) భావన పరిసరములలో కొనసాగుచున్న అద్దె విలువ మరియు 2) ప్రస్తుతము సదరు ప్రాంగణమునకు చెల్లించుచున్న అద్దెపై 33 1/3% పెంపుదలలలో అత్యధికముగా వున్న మొత్తమును అద్దె విలువగా నిర్ణయించుటకు అనుమతించవలసినదిగా ఈ కార్యాలయపు లేఖ **Rc.N1-117843/2021, dt.21-10-2021** నందు ప్రభుత్వము వారిని కోరగా, ప్రభుత్వము వారి నుండి ఏ విధమైన ఉత్తర్వులు అందియుండనందున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల వివిధ వాణిజ్య సముదాయములలో గల ఖాళీ షాపులను లీజుకు కేటాయించుటకు అద్దె నిర్ణయించుటకుగాను G.O.No.56కు పూర్వము అనుసరించిన విధానమును అనుసరించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరగా, కౌన్సిల్ వారు C.R.No.MC/2021-2022/638, తేది.18-12-2021 నందు ఆఫీసు రిమార్కులు కోరిన తీర్మానమును చదవడమైనది.

అందుపై కౌన్సిల్ వారికి సమర్పించునదేమనగా, పై పేర్కొనిన కేసు నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు వారు G.O.No.56 నందు నిర్దేశించిన మార్గదర్శకములలో మొదటి అంశము అనగా భూమి మరియు భవనము యొక్క మార్కెట్ విలువ అనగా రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు నిర్ణయించిన రేటు ప్రకారము 10% ధరను అద్దెగా నిర్ణయించు పద్దతిని తమ తీర్పు నందు రద్దు చేసినందున, సదరు G.O. జారీకి పూర్వము అనుసరించిన విధానము అనగా భవన సముదాయము పరిసర ప్రాంతములో కొనసాగుచున్న అద్దె విలువ మరియు ప్రస్తుతము కొనసాగుచున్న అద్దెపై 33 1/3% పెంపులలో ఏది ఎక్కువైతే ఆ మొత్తమును అద్దెగా నిర్ణయించు పద్దతిని అవలంబించి లీజు అద్దెను నిర్ణయించి ఆ విధముగా ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ వాణిజ్య భవన సముదాయములలో గల ఖాళీ షాపులను లీజుకు ఇచ్చుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

**(**N1- 117843/2021 – E.No.909813**)**

5/280- విజయవాడ నగరపాలక సంస్థ 14వ డివిజన్ లోని కృష్ణవేణి రోడ్డు నందు గల దర్శిపేటలో ఎలిమెంటరీ స్కూలు కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించబడిన రేకుల షెడ్ శిధిలావస్థకు చేరి వున్నందున, సదరు రేకుల షెడ్ తొలగించవలసివున్నది. ఓపెన్ ఆక్షన్ ద్వారా సదరు శిధిలమైన రేకుల షెడ్ ను తొలగించుటకు రూ.1.95 లక్షలు మరియు అందులో విలువ చేయు వస్తువులకు ధర కట్టడం ద్వారా రూ.1.27 లక్షలు దీనికి సంబంధించిన శిధిలములను పూర్తిగా తొలగించి, సైటు క్లియర్ చేసి నగరపాలక సంస్థకు అప్పగించుటకుగాను రూ.68,**000**/- గాను (రూ.1.95 – రూ.1.27 లక్షలు) అంచనాలు చేసి కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది. కావున పైన తెలిపిన పని చేయుటకు తయారు చేయబడిన అంచనాలు ఈ క్రింది విధముగా తెలపడమైనది.

| వరుస సంఖ్య | పని పేరు | అంచనా విలువ ( రూ లక్షలలో) |
|---|---|---|
| 1 | Dismantling of Dilapidated Building of VMC Primary School at Darsipeta in 14th Division, Works Division-III. | 0.68 |

కావున పైతెలిపిన పనికి గాను తయారు చేసిన అంచనాలు రూ.68,000/- ప్రతిపాదనను గౌరవనీయులైన మేయరు గారు ది.**11.10**.2022న ముందస్తు ఆమోదము ఇచ్చియున్నారు. సదరు చర్యను ర్యాటిపై చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.
(Rc.EE-III/117182/22)

6/281- ది.17-05-2022న గల హనరరీ కంట్రోలర్ మెస్సర్స్ సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీసు అర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ వారి లేఖను చదవడమైనది.
ది హనరరీ కంట్రోలర్ మెస్సర్ సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ వారి లేఖ యందు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని 1) వినోదా సినిమా దియేటర్ వద్ద గల టాయిలెట్, 2) మహంతి మార్కెట్ లో గల మొత్తము రెండు టాయిలెట్స్ ను నిర్మించి, నిర్వహించు మరియు బదిలీ చేయు (BOT) పద్ధతిపై 20 సంవత్సరములు నామినేషన్ పద్ధతిపై కేటాయించవలసినదిగా కోరియున్నారు. ఇదివరలో యిచ్చిన కాలపరిమితి ముగియనున్నందున మరియొక 20 సంవత్సరములు కేటాయించవలసినదిగా కోరియున్నారు.
కావున, విజయవాడ నగర పాలక సంస్థ పరిధి లోని 1) వినోదా ధియేటర్ వద్ద 2) మహంతి మార్కెట్ లో గల రెండు టాయిలెట్స్ ను బి.ఓ.టి పద్ధతిపై సదరు మెస్సర్స్ సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీసు ఇంటర్ సర్వీసు ఆర్గనైజేషన్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ వారికి **20** సంవత్సరములు అప్పగించు విషయంలో తగు నిర్ణయం చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచున్నఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్9-108942/2022)

7/282- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో గల ఖాళీ స్థలములకు ప్రహరీ గోడ నిర్మాణము కొరకు ఈ క్రింది **పనిని** 14వ ఆర్థిక సంఘు నిధుల 2017-18వ సంవత్సరమునకు గాను Basic Grant నిధుల నందు చేపట్టుటకు గాను కౌన్సిల్ వారి తీర్మానము నెం.106, తేది.10.01.2020, మరియు నెం. 5746/2016/B4/BG07, dt:23.01.2020 గల డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఉత్తర్వులను అనుసరించి ఈ దిగువ తెలిపిన పనిని చేపట్టుటకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ద్వారా శ్రీ K.కోటి రెడ్డి, కాంట్రాక్టర్ గారికి వర్కు ఆర్డరు ఇవ్వడమైనది.

**టేబుల్ - I**

| వరుస నెం. | ఆమోదము పొందిన పని పేరు | అంచనా విలువ / అగ్రిమెంటు విలువ (రూ. లక్షలలో ) |
|---|---|---|
| 1 | Construction of Compound wall to vacant sites near D.No.77-25-3, Santhi Nagar and D.No.43-106/1-86, Andhra Patrika Colony, Circle-II Area, Division No.55. | 32.00 / 27.94 |

కానీ సదరు ప్రాంతములో ప్రహరీ గోడ నిర్మాణము అవసరము లేనందున, వాంబే కాలనీ హౌసింగ్ బ్లాకుల నెం.62 మరియు 63 నందు గల ఖాళీ స్థలమునకు మరియు సింగ్ నగర్ లోని కనకదుర్గ నగర్ DP స్టేషన్ ప్రక్కన గల ఖాళీ స్థలమునకు ప్రహరీ గోడ లేక సరియైన భద్రత లేనందున ప్రహరీ గోడ నిర్మాణము మిక్కిలి ఆవశ్యకత దృష్ట్యా పై పని స్థానములో ఈ క్రింది తెలుపబడిన పనిని అదే అంచనా ఖర్చుకు లోబడి పని చేపట్టుటకు రివైజుడు పని పేరు ప్రతిపాదించడమైనది.

**టేబుల్ – 2**

| వరుస నెం. | మార్చవలసిన పని పేరు | అంచనా విలువ (రూ. లక్షలలో ) |
|---|---|---|
| 1 | Construction of Compound wall to vacant site near Housing blocks No.62&63 in Vambay Colony, 60th division and beside kanakadurga nagar DP station in Singh nagar, 58th division. | 32.00 |

కావున, 14వ ఆర్థిక సంఘము 2017-18 బేసిక్ గ్రాంటు నందు కమీషనర్ మరియు రాష్ట్ర పురపాలక సంచాలకుల వారి కార్యాలయ Proceedings RoC.No.5946/2016/B4-BG-07, Dt.23.01.2020 నందు ఆమోదింపబడిన 276వ పనికి బదులుగా టేబుల్-2 నందు తెలిపిన పనిని చేపట్టుటకు అనుమతి కొరకు కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి పంపుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది.

(Rc.EE PD3-103665/2020)

8/283- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 58వ డివిజన్, నందమూరి నగర్ ఎక్టెన్షన్ ఏరియా వై.వి. రావు ఎస్టేట్ నందు 1500 కె.ఎల్ కెపాసిటీ సామర్థ్యం గల రిజర్వాయరు నిర్మించుట కొరకు 15వ ఆర్థిక సంఘం నిధులు నుండి రూ.330.00 లక్షలు 2020-21 SSR ను అనుసరించి ఆమోదము పొంది, రేట్లు పెరుగుట వలన 5 సార్లు టెండర్లు పిలిచినను గుత్తేదారులు టెండర్స్ నందు పాల్గొనలేదు.

అందుపై ఈ పనికి గాను 2022-23 SSR ను అనుసరించి రూ.416.49 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది అనగా 15వ ఆర్థిక సంఘం నిధులు నందు మంజూరు కాబడిన మొత్తము రూ.330.00 లక్షలు కంటే అదనపు మొత్తము రూ.86.49 లక్షలు అవసరమై వున్నది.

15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు కాబడిన మొత్తము కంటే హెచ్చు మొత్తము అయిన పనులకు 15వ ఆర్థిక సంఘం నిధులు నుండి రాబట్టు అవకాశము లేనందున సదరు అదనపు ఖర్చు రూ.86.49 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి భరించవలసివున్నది.

ఈ పనులు అత్యవసరమై వున్నందున ఈ దిగువ తెలపిన విధముగా అంచనా ఖర్చులు పొందుపర్చబడినవి.

| Sl.No. | Name of Work | Original Estimate Amount in Lakhs | Revised Estimate Amount in Lakhs | Balance Amount Required in Lakhs |
|---|---|---|---|---|
| 1. | Construction of 1500KL Capacity ELSR for Improvement of Water Supply in Nandamuri Nagar Extension area in 58th Division. | 330.00 | 416.49 | 86.49 |
| | **Total** | **330.00** | **416.49** | **86.49** |

పైన తెలుపబడిన పనికి అదనముగా అగు రూ.86.49 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు, మరియు రివైజ్డు అంచనా ఖర్చు రూ.86.49 లక్షలకు కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి రివైజ్డు ఎ.డి.పి. ఆమోదమునకు పంపుటకు కౌన్సిలు వారిని అనుమతి కోరడమైనది.

(Rc.No.E11-101779/2022)

9/284- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 30వ డివిజన్, జి.వి.ఆర్ నగర్ నందు 1500 కె.ఎల్ కెపాసిటీ సామర్ధ్యం గల రిజర్వాయరు నిర్మించుట కొరకు పై 15వ ఆర్ధిక సంఘం నిధులు నుండి రూ.330.00 లక్షలు 2020-21 SSR ను అనుసరించి ఆమోదము పొంది, రేట్లు పెరుగట వలన 5 సార్లు టెండర్లు పిలిచినను గుత్తేదారులు టెండర్స్ నందు పాల్గొనలేదు.

అందుపై ఈ పనికి గాను 2022-23 SSR ను అనుసరించి రూ.416.49 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది అనగా 15వ ఆర్ధిక సంఘం నిధులు నందు మంజూరు కాబడిన మొత్తము రూ.330.00 లక్షలు కంటే అదనపు మొత్తము రూ.86.49 లక్షలు అవసరమై వున్నది.

15వ ఆర్ధిక సంఘం నిధులు మంజూరు కాబడిన మొత్తము కంటే హెచ్చు మొత్తము అయిన పనులకు 15వ ఆర్ధిక సంఘం నిధులు నుండి రాబట్టు అవకాశము లేనందున సదరు అదనపు ఖర్చు రూ.86.49 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి భరించవలసి వున్నది.

ఈ పనులు అత్యవసరమై వున్నందున ఈ దిగువ తెలపిన విధముగా అంచనా ఖర్చులు పొందుపర్చబడినవి.

| Sl.No. | Name of Work | Original Estimate Amount in Lakhs | Revised Estimate Amount in Lakhs | Balance Amount Required in Lakhs |
|---|---|---|---|---|
| 1. | Construction of 1500KL Capacity ELSR at GVR Nagar area for Improvement of Water Supply in 1st Division. | 330.00 | 416.49 | 86.49 |
| | Total | 330.00 | 416.49 | 86.49 |

పైన తెలుపబడిన పనికి అదనముగా అగు రూ.86.49 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు మరియు రివైజ్డు అంచనా ఖర్చు రూ.86.49 లక్షలకు కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి రివైజ్డు ఎ.డి.పి. ఆమోదమునకు పంపుటకు కౌన్సిలు వారిని అనుమతి కోరడమైనది.

(Rc.No.E11-101778/2022)

10/285- విజయవాడ నగర పాలక సంస్థ నందు 2018-19 SC SP గ్రాంట్ పనులకు ఆమోదము తెలియజేస్తూ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారు సర్క్యులర్ నెం. Roc.No.03509/2017/B3-23, తేది: 29.06.2018 నందు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో రాధా నగర్ మరియు బర్మా కాలనీ G+3 హౌసింగ్స్ నందు నీటి సరఫరా అభివృద్ధి చేయుటకు 2018-19 SC SP నిధుల క్రింద మంజూరు కాబడిన పని ఈ క్రింది విధముగా ఉన్నది.

| Sl.No. | Name of Work | Estimate Amount in Lakhs | Expenditure Amount in Lakhs |
|---|---|---|---|
| 1. | Improvement of Water Supply to G+3 Housing in Radha Nagar & Burma Colony in SC/ST Locality in 57th Division. | 18.51 | 17.98 |
| | Total | 18.51 | 17.98 |

పై పనిని e-procurement ద్వారా టెండర్ పిలవబడి కాంట్రాక్టర్ M/s. BB & Co. వారికి 2.16% రూ.15.89 లక్షలు అగ్రిమెంట్ విలువతో వర్కు ఆర్డరు ఇవ్వబడినది. M/s. BB & Co. వారు 80 % పని పూర్తి చేసిన తదుపరి 1వ పార్ట్ బిల్లు రూ.14.36 లక్షలు చెల్లింపు, SC SP నిధులు లభ్యత లేనందున నిలిపి వేయబడినది.

తదుపరి కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు వారు సర్క్యులర్ నెం.C.No.3195855/2021/01, తేది.16-07-2021 నందు SC SP నిధుల క్రింద మంజూరు కాబడి పూర్తి అయిన పనులకు స్థానిక సంస్థలు నిధుల నుండి బిల్లులు చెల్లించవలసినదిగా తెలియజేసియున్నారు.

పైన తెలిపిన పనిని కాంట్రాక్టర్ M/s. BB & Co. వారు పూర్తి స్థాయిలో పని పూర్తి చేసినారు వారికి రూ.17.98 లక్షలు ఫైనల్ బిల్లు చెల్లించవలసి ఉన్నది.

ప్రభుత్వము వారి ఉత్తర్వులును అనుసరించి కౌన్సిల్ వారి ఆమోదముతో నగర పాలక సంస్థ యొక్క సాధారణ నిధుల నుండి చెల్లించవలసి యున్నందున కాంట్రాక్టర్ M/s. BB & Co వారికి సాధారణ నిధుల నుండి చెల్లించుటకు ఆమోదము నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది.

(Rc.No.E11-132774/2018)

**<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

11/286- వాంబే కాలనీ 60వ డివిజన్ లో చెత్త డంపింగ్ యార్డు సమీపములో ఉండటం వలన దోమలు ఎక్కువగా ఉన్నాయి. దోమల వలన ప్రజలకు విష జ్వరాలు వస్తున్నాయి. కావున, అక్కడ నివసిస్తున్న పేద ప్రజలకు ప్రతి ఇంటికీ దోమలు తెరలు పంపిణీ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.233, తేది.17-08-2022 నందు వాయిదా వేయడమైనది)

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPI (M) ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:</u>**

12/287- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం లోని వాటర్ సప్లై, భూ గర్భ డ్రైనేజీ, వీధి దీపాలు (Street Lighting) మరియు ఉద్యానవన విభాగాలలో పని చేయుచున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు భారత రాజ్యాంగ అత్యున్నత ధర్మాసనమైన సుప్రీమ్ కోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు అమలు జరుపు విధంగా ఉన్న తీర్పును అనుసరించి వేతనాలు సవరించి అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.238, తేది.17-08-2022 నందు వాయిదా వేయడమైనది)

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

13/288- విజయవాడ నగరపాలక సంస్థ సర్వ సభ్య సమావేశము నిర్వహణ సందర్భముగా సభా హాలు నందు ఎవరూ కూడా చరవాణీలు (సెల్ ఫోన్లు) మాట్లాడకుండా నివారించుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPI (M) ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

14/289- విజయవాడ నగరపాలక సంస్థలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న CPS ఎంప్లాయిస్ వేతనాల నుండి మినహాయిస్తున్న వేతన రికవరీలు మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జమచేయు కంట్రిబ్యూషన్ షేర్ నిధి మొత్తం కలిపి CPS ఉద్యోగుల వారి వ్యక్తిగత **ప్రాన్** అకౌంట్స్ కి వెంటనే జమ చేయుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

15/290- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో దీర్ఘ కాలం ఉద్యోగ సేవలు అందించి రిటైర్ కాబడిన ఉద్యోగులకు వారికి న్యాయంగా చెల్లించవలసిన గ్రాట్యూటి, కమ్యుటేషన్, ఎరండ్ లీవ్ బిల్లులు పెన్షన్ బకాయిలు వెంటనే నగరపాలక సంస్థ సాధారణ నిధుల ద్వారా చెల్లించుటకు తగు చర్యలు చేపట్టి ఆయా ఉద్యోగ కుటుంబాలకు తగు న్యాయం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

16/291- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నిత్యం జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో "సులభ" మరుగు దొడ్లు నిర్మాణం చేపట్టి వాతావరణం కాలుష్యం నివారించటంతో పాటు ప్రజలకి మెరుగైన సేవలు అందించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

17/292- నగరములోని పాడైపోయిన వీధిలైట్ల స్థానంలో వెంటనే కొత్త లైట్లు వేసే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

18/293- నగరంలో రెస్టారెంట్లు కానీ, టిఫిన్ సెంటర్లలో కానీ తినే ఆహార పదార్థాలను కల్తీ చేసి అమ్మేటటువంటి వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతిపాదన చేస్తున్నాను.

19/294- నగరంలో రావలసిన Vacant Land Tax బకాయిలను అన్నింటినీ వసూలు చేయాలని ఖాళీ స్థలాలను గుర్తించి పన్ను వేసేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను.

20/295- 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ ను వెంటనే విడుదల చేసి ఈ ఆర్థిక సంవత్సరములోనే పనులు పూర్తి అయ్యే విధముగా చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

21/296- Trade Licence బకాయిదారులను గుర్తించి వారి వద్ద నుంచి బకాయిలను ఏ సంవత్సరానికి ఆ సంవత్సరము వసూలు చేసే విధముగా చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

22/297- 27వ డివిజన్ నందు కొత్త వంతెన జంక్షన్ లో గల ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ నేతాజీ సుభాష్ చంద్రబోస్ సర్కిల్ లో గ్రీనరీ, ఫౌంటెన్ మరియు లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని వాటి కొరకై తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

23/298- కోవిడ్ టైమ్ లో రాజీవ్ గాంధీ పార్కును నిలుపుదల చేయుట జరిగింది. అప్పటి నుండి ఈ రోజు వరకు ప్రారంభానికి నోచుకోలేదు. గతంలో కమీషనరు గారు (ప్రసన్న వెంకటేష్) పార్కు అభివృద్ధి కోసం 2 కోట్ల రూపాయలు కేటాయించటం జరిగింది. విజయవాడ నగర ప్రజలకు వేసవికాలంలో వినోదంగా, ఆహ్లాదకరంగా ఉండే రాజీవ్ గాంధీ పార్కు పని చేయకపోవటం వలన ప్రజలు, పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. కావున దీనిని త్వరగా ప్రారంభించవలసినదిగా కోరుతున్నాను.

24/299- విజయవాడ నగరంలో పలు ప్రాంతాలలో చాలా ఆవులు రోడ్ల మీద తిరుగుతూ కార్పోరేషన్ కి సంబంధించినవి మరియు ప్రైవేటు వ్యక్తుల యొక్క ఆవులు ఇంటి ఇంటికి ఆకలితో తిరుగుతున్నవి. వీటిని కార్పోరేషన్ ద్వారా ఆవులు తిరిగే పరిసరాలలో వాటికి నీరు, గడ్డి పెట్టే విధంగా ఆవులకు వసతులు కల్పించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

25/300- సి.కె.రెడ్డి రోడ్డు నందు HP పెట్రోల్ బంక్ కలదు. పెట్రోలు కొరకు వచ్చే వాహనదారులు అయోధ్యా నగర్ నుంచి one way లో రావడం వలన తరచూ వాహన ప్రమాదములు జరుగుచున్నవి. కావున divider ను కొంతమేర తొలగించి పెట్రోల్ బంకు దగ్గర దారి కల్పించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

26/301- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ ముత్యాలంపాడు, అయోధ్యానగర్ డివిజన్ ల కార్పోరేటర్ గాను, డిప్యూటీ మేయరు గాను, పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యునిగానూ విజయవాడ నగరమునకు విశేష సేవలందించిన కీ.శే. కాకర్లపూడి సుబ్బరాజు గారి పేరుతో వారి స్మారకార్థం, ఆయన విగ్రహాన్ని కరకట్ట రోడ్డులో క్షత్రియ సేవా సంఘం సొంత ఖర్చులతో ఏర్పాటుకు ఆమోదం తెలుపవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

అలాగే అయోధ్యానగర్ ఆర్చి ఎదురుగా ఖాళీగా ఉన్న పార్కు స్థలంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆర్యవైశ్య సంఘం సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకొనుటకు ఆమోదం తెలుపవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

27/302- అయోధ్యానగర్ రాఘవేంద్ర అపార్టుమెంటు వెనుక 12 అడుగుల రోడ్డు స్థలం కలదు. ఈ రోడ్డు ఇంతవరకు వేయకపోవడం వలన ఆక్రమణలకు గురై కొంత పిచ్చి మొక్కలతో నిండిపోయి పాముల బెడద పొంచి ఉంది. కావున సదరు రోడ్డు స్థలమందు CC రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

28/303- గత ప్రభుత్వంలో నిర్మించిన రిటైనింగ్ వాల్ నాసిరకం నిర్మాణం వలన కృష్ణానదికి వరద వచ్చినపుడు రిటైనింగ్ గోడ నుండి లీకేజీ ద్వారా స్థానికంగా ఉన్నటువంటి ప్రజల ఇళ్ళలోకి వరద నీరు వచ్చి చేరుతుంది.

కావున స్థానికుల అభ్యర్ధన మేరకు గాయత్రి రోడ్డు నుండి సాయిరాం కట్ పీసెస్ రోడ్డు వరకు అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ మహాదేవు అప్పాజీరావు, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

29/304- 53వ డివిజన్ లో అంగన్వాడీ కేంద్రం లేకపోవుట వలన ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున 53వ డివిజన్ లో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

30/305- బలవంతపు చెత్తపన్ను వసూలు విధానాన్ని విడనాడాలని వాణిజ్య వ్యాపారస్తులకు, డాక్టర్లకు, రోడ్లు పక్కన చిరు వ్యాపారులకు బెదిరించి వసూళ్లు చేసే విధానాన్ని విరమించుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

31/306- స్పందనలో వచ్చిన కంప్లైంట్ లను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను.

32/307- UGD డ్రైన్లు చాలా చోట్ల పొంగి ప్రతిరోజు స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున దయచేసి వాటిని సరియైన పద్ధతిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

33/308- 30వ డివిజన్ మధ్యకట్టకు ఇరువైపులా బుడమేరు వైపు అలాగే ఏలూరు కాల్వ వైపు గత 30 సం.ల నుండి నివాసం ఉంటున్న ప్రజలు కొన్ని గృహములకు ఇంటిపన్ను కలిగి ఉన్నారు. స్థానికముగా ఉంటున్న కొందరికి మంచినీటి కనెక్షన్ ఇచ్చుటకు ఇంటిపన్ను లేకపోవుట చేత కష్టముగా ఉన్నందున, మంచినీటి కనెక్షన్ ఇచ్చుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ మండేపూడి ఛటర్జీ, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

34/309- 37వ డివిజన్ నందు గల రాజీవ్ గాంధీ పార్కును నూతన హంగులతో ప్రారంభించిన విషయం అందరికీ విదితమే. పార్కు నందు గల వాకింగ్ ట్రాక్ లో ఉదయం గం.5-30 ని.ల నుండి గం.8-30 ని.ల వరకు “వాకింగ్” చేసుకోవడానికి మరియు “యోగా” చేసుకొనుటకు ప్రజలకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPI (M) ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

35/310- విజయవాడ నగరంలో ప్రతిరోజూ కురుస్తున్న వర్షాలకు సైడు కాల్వ లందు చెత్త, మురుగు నిల్వలు పెరిగి మురుగునీరు ప్రవహించకపోవడం వలన దోమల ఉత్పత్తి పెరిగింది. నగర ప్రజలు తీవ్ర విష జ్వరాలు బారిన పడుచున్నారు.

నగరంలోని ప్రతి ఇంటి నుండి ప్రజల ఆరోగ్య పరిస్థితులపై నగరపాలక సంస్థ హెల్త్ హాస్పటల్ సిబ్బంది వార్డు సచివాలయ సెక్రటరీలు, వాలంటీర్లు సిబ్బందితో సమగ్ర సర్వే నిర్వహించి అనారోగ్యానికి గురి అవుచున్న ప్రజలకు వైద్య చికిత్సలు త్వరితగతిన చేయించే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

36/311- విజయవాడ నగరంలో నిత్యం కురుస్తున్న వర్షాలకి రోడ్లు జలమయమై తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుచున్నవి. నగరంలో చిన్నపాటి వర్షాలకి జలమయం అవుచున్న పల్లపు రోడ్లు గుర్తించుటకు వెంటనే సర్వే నిర్వహించి, పల్లపు రోడ్లు అన్నియు రైజింగ్ చేసి రోడ్ల నిర్మాణం పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

37/312- విజయవాడ నగర విస్తీర్ణం పెరిగినందున శానిటేషన్ కార్మికుల నియామకం చేపట్టకపోవడం వలన పని చేస్తున్న కార్మికులపై అదనపు పని భారం పెరుగుచున్నది. నగర జనాభా ప్రాతిపదికన శానిటేషన్ కార్మికుల సంఖ్య పెంచవలసి ఉన్నది.

శానిటేషన్ కార్మికుల నియామకం కొరకు కౌన్సిల్ చేసిన తీర్మానం రాష్ట్ర ప్రభుత్వ అనుమతికి పంపబడి సంవత్సర కాలం పూర్తి అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మంజూరు చేయలేదు.

స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం సమర్ధవంతంగా అమలు జరుపుటకు ప్రతి శానిటేషన్ డివిజన్ నందు శానిటేషన్ కార్మికుల నియామకం త్వరితగతిన పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

38/313- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయము నందు ఉద్యోగ సిబ్బంది స్వచ్ఛమైన త్రాగునీరు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. ప్రస్తుతం రాజీవ్ గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన బోరింగ్ పంపు ద్వారా సప్లై అవుచున్న నీరు మలినాలతో కూడిన వాటర్ సప్లై అవుచున్నది. ఈ నీరు త్రాగుట వలన ఉద్యోగ సిబ్బంది తీవ్ర అనారోగ్య సమస్యలకు గురి అవుచున్నారు. కార్యాలయం లోని టాయిలెట్ల నందు ఏర్పాటు చేసిన పైపు లైన్లు, కుళాయి ట్యాపులు కూడా వాటర్ లోని మలినాలు అడ్డుపడి తరచూ క్లీనింగ్ చేయించవలసి వస్తున్నది.

నగరపాలక సంస్థ K.L.రావు వాటర్ వర్క్స్ నుండి సప్లై చేయబడుచున్న శుద్ధి వాటర్ పైపు లైను నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఆవరణ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ఎదుట ఉన్న గేటు ప్రక్క నుండి రాజీవ్ గాంధీ హోల్ సేల్ పూల మార్కెట్ వైపుగా ఏర్పాటు చేయబడి వున్నది. ఇక్కడ వున్న పైపు లైను నుండి మునిసిపల్ క్యాంటీన్ వద్ద వున్న పైపు లైనుకి కనెక్షన్ కలుపుట వలన నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం మొత్తానికి కృష్ణా నది నుండి శుద్ధి చేయబడిన వాటర్ సప్లై జరుగును. కావున నగరపాలక సంస్థ ఉద్యోగ సిబ్బందికి శుద్ధి చేయబడుచున్న త్రాగు నీరు సప్లై చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

39/314- విజయవాడ చిట్టినగర్ పాల ఫ్యాక్టరీల వద్ద నిర్మించబడిన కీ.శే. చనుమోలు వెంకట్రావు ఫ్లై-ఓవర్ బ్రిడ్జి పై భారీ వాహనాలు రాకపోకలు అధికంగా జరగడం వలన వర్షాలకి బ్రిడ్జిపై పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి వాహనాలు ప్రమాదాలకు గురి అవ్వడం, ట్రాఫిక్ సమస్య కూడా ఏర్పడుచున్నవి.

కావున కీ.శే. చనుమోలు వెంకట్రావు ఫ్లై-ఓవర్ బ్రిడ్జి పై ఏర్పడిన గుంటలను రిపేర్లు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ జాస్తి సాంబశివ రావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

40/315- కార్పొరేటర్స్ కి కేటాయించినటువంటి Budget నుండి కార్పొరేటర్ ప్రతిపాదించిన వర్కులు ఇప్పటివరకు ఎటువంటి కార్యాచరణకు నోచుకోలేదు. వెంటనే కార్పొరేటర్ సూచించిన వర్కులకు

Estimation తయారు చేయించి టెండర్లు పిలిపించవలసినదిగా తీర్మానము చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

41/316- గురునానక్ నగర్ రోడ్డు నుండి Novatel వరకు NH-16 సర్వీస్ రోడ్డు రాకపోకలు సాగించుటకు దుర్భరముగా ఉన్నది. ఆ రోడ్డు అభివృద్ధి చేయుటకు National High Way వారిని కోరుచూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

42/317- వివిధ డివిజన్ల యందు అర్ధాంతరముగా నిలిపివేసిన (L&T) Drains ను నిర్మాణము పూర్తి చేయుటకు ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా సదరు డ్రైన్స్ నిర్మాణము పూర్తి చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

43/318- 16, 17 మరియు 18వ డివిజన్ల లోని వాడుక నీరు కృష్ణానదిలో కలవకుండా భూపేష్ గుప్తా నగర్ నందు ఉన్న అవుట్ ఫాల్ డ్రైన్ కు రెండు వైపులా కాంక్రీట్ వాల్ నిర్మాణముతో పాటు పంపింగ్ స్టేషన్ నిర్మించి మోటార్ల ద్వారా రామలింగేశ్వర నగర్ లోని STP కి వెళ్ళే విధముగా పైపు లైను వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

44/319- సున్నపు బట్టీల సెంటర్ లో 18వ సచివాలయం వద్ద గల ఖాళీ స్థలమును అభివృద్ధి పరచుటకు స్థానికులకు ఉపయోగపడే విధముగా "ఫంక్షన్ హాల్" నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

45/320- 5వ డివిజన్ ప్రాంతము లోని UGD పైపు లైన్స్ అన్నియూ చిన్నపాటి వర్షాలకు పొంగిపోవుచున్నవి.

సదరు పైపు లైన్స్ లో సిల్ట్, లేక ఇతర కారణాల వలన UGD పైపు లైనులు పొంగుటకు గల పరిస్థితులను గమనించి అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

46/321- 5వ డివిజన్ లో గల క్రీస్తురాజపురం RCM చర్చి కొండ ప్రాంతములో "వాటర్ ట్యాంక్" నిర్మాణమునకు టెండర్స్ పిలుచుట జరిగినది.

టెండర్స్ పిలిచినను కాంట్రాక్టర్స్ నుండి ఎటువంటి స్పందన లేకపోవుట వలన అధికారులు వెంటనే స్పందించి కొత్త రేట్లతో అంచనాలు తయారు చేసి టెండర్స్ పిలుచుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

47/322- ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన నా ప్రాంతములోని గంగిరెద్దుల దిబ్బ వద్ద గల కళ్యాణమండపము ప్రాంతం మరియు సున్నపు బట్టీల సెంటర్ లో గల "సొసైటీ క్వారీ కొండ" వద్ద కొండ చరియలు పడిపోవుట వలన అచ్చట నివసిస్తున్న పేద ప్రజల గృహములు దెబ్బతిన్నవి.

సదరు ప్రాంతములను అధికారులు పరిశీలించి కొండ చరియలు జారకుండా "బాడీ వాల్స్" నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

## ప్రత్యేక కమిటీల నుండి కౌన్సిల్ వారికి వచ్చిన ప్రతిపాదనలు

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.27, తేది.07-09-2022 నందు మ్యాన్ హోల్స్ మూతలు సరి చేయుటకు చర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

48/323- 8వ డివిజన్ లో మ్యాన్ హోల్స్ మూతలు సరిగ్గా లేక వాహన చోదకులు ఇబ్బందిపడుచున్నారు, మార్చమని చెప్పుచున్నారు. కానీ ఆచరణలో కనపడుట లేదు. కావున, సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బుల్లా విజయ కుమార్, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.28, తేది.07-09-2022 నందు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

49/324- 49వ డివిజన్ లో వున్న కొండ ప్రాంతవాసులు నిరంతరం మంచి నీరు సరిగ్గా రాక ఇబ్బందులు పడుచున్నారు. కావున, కొన్నిచోట్ల బూస్టర్ లుఅమర్చి కొండ ప్రాంతములో కొత్త పైప్ లైన్లు వేయవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీమతి పుప్పాల నరస కుమారి, 21వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.29, తేది.07-09-2022 నందు త్వరితగతిన పని పూర్తి చేయవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

50/325- 21వ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి డ్రైనేజి పైపులు లీకు అగుట వలన, 22వ డివిజన్ లోని దోభి ఖానాలోనినీరు మరియు స్మశానములోనిడ్రైనేజిలోనినీరు, మురుగుపైపు లైన్లు లీకు అగుట వలన కృష్ణా నదిలోనికికలుస్తున్నాయి. అందువలనదుర్వాసన వచ్చుటయే కాకస్థానిక ప్రజలకు అనారోగ్య సమస్యలు, చిన్నారులకుఅస్వస్తత,పందులు పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులకు గురియగుచున్నారు. కావున,ఆపైపు లైన్లు మరమ్మత్తులు చేయించవలసినదిగా కోరడమైనది.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.31, తేది.07-09-2022 నందు ఆమోదిస్తూ, కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

51/326- 45వ డివిజన్ నందు గల మిధిలా నగర్, రోటరీ నగర్, జోజి నగర్ మరియు ఏకలవ్య నగర్ల నందు 30 సం.ముల క్రితం వాటర్ పైప్ లైన్లు వేసియున్నారు. అదే విధముగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపులు కూడా 30 సం.ముల క్రితం వేసినవి అగుట వలన మంచి నీరు పైపులలో ఈ డ్రైనేజి వాటర్ కలవడం వలన స్థానిక ప్రజలకు మంచి నీరు కలుషితమయ్యి డ్రైనేజి నీరు వచ్చుచున్నది. దీని వలన ప్రజలు అనారోగ్యానికి గురియగుచున్నారు. గతంలో పైన తెలిపిన ఏరియాలకు కొత్త పైపు లైన్స్ వేయుటకు శాంక్షన్ అయివున్నది. కానీ యిప్పటివరకు పనులు మొదలుపెట్టి యుండలేదు. కనుక రానున్న వర్షా కాలము దృష్ట్యా ప్రజల ఆరోగ్యమును దృష్టినందు వుంచుకొని ఈ పనులు మొదలు పెట్టగలరు. అదే విధముగా సొరంగం (సితార కొండ ప్రాంతము) నుండి సి.వి.ఆర్. ఫ్లై ఓవర్ కుడి ప్రక్కన గల కొండ

ప్రాంతం వరకు కొత్త పైపు లైన్స్ శాంక్షన్ అయివున్నవి. కానీ యిప్పటి వరకు పనులు మొదలుపెట్టి యుండలేదు. దీని వలన ఎండాకాలములో కొండ చివరి వరకు నీరు వెళ్ళక, పైపు లైన్స్ పై వరకు లేక స్థానిక ప్రజలు మంచి నీరు లేక యిబ్బందులు పడుచున్నారు. కనుక త్వరితగతిన పనులు మొదలుపెట్టి ప్రజలకు యిబ్బంది లేకుండా చూడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి మైలవరపు మాదురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.32, తేది.07-09-2022 నందు బృందావన్ కాలనీ మరియు జోజి నగర్ లలో చేపట్టిన పనిని త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

52/327- 45వ డివిజన్ బృందావన్ కాలనీ సైడ్ డ్రైన్స్ మరియు రోడ్డులు టెండర్స్ పిలచి 1½ సంవత్సరముపైగా అయినది. కానీ యిప్పటి వరకు ఏ పని మొదలు అవలేదు. యిక్కడ ఖాళీ స్థలములు ఎక్కువ కలవు. దీని వలన యిక్కడ విషపూరిత పాములు, తేళ్ళు మరియు తెలియని విష పూరితమైన కీటకములు సంచరించుచున్నవి. రానున్న వర్షా కాలం దృష్ట్యా తక్షణమే సైడ్ డ్రైన్స్ మరియు రోడ్లు వేయవలసిందిగా కోరుచున్నాను.

జోజినగర్ మరియు బృందావన్ కాలనీలమెయిన్ రోడ్లు టెండర్స్ పిలచి 2 సంవత్సరములు కావస్తున్నది. కానీ యిప్పటి వరకు ఏ పని మొదలు పెట్టలేదు. ఆరోడ్డు నందు హెవీ వెహికల్స్ తిరుగుచున్నవి. అదే విధముగా చుట్టుప్రక్కల షాపుల వారి లారీలు, ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్ వస్తున్నవి. దీనివలన రోడ్డు గుంతలు పడుట వలన, వెహికల్స్ పడిపోవుట జరుగుచున్నది. కావున, యు.జి.డి పనులుముగించిత్వరగా రోడ్ల పనులు మొదలు పెట్టగలరు. రాబోవు వర్షాకాలం దృష్ట్యాఈరోడ్లు త్వరగావేయవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి మరియు సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.34, తేది.07-09-2022 నందు ఆమోదిస్తూ, కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

53/328- వాంబే కాలనీ 60వ డివిజన్ లో త్రాగు నీటి సమస్య వుండటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున, నూతనంగా 5 బోర్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి మరియు సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.36, తేది.07-09-2022 నందు త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

54/329- 22వ డివిజన్ లోని దాదాపు 30 యు.జి.డి. మ్యాన్ హోల్స్ పాడైపోయి చాలా యిబ్బందికరముగా వున్నవి. అవి రోడ్డునకు క్రిందకు వెళ్ళడం జరిగినది. దాని వలన ప్రతి రోజు మురికి నీరు పైకి రావడం జరుగుతుంది. కావున, నూతన మ్యాన్ హోల్స్ మంజూరు చేయగలరు.

**కుమారి కేశినేని శ్వేతా చౌదరి, 11వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.37, తేది.07-09-2022 నందు త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

55/330- హై స్కూల్ రోడ్డులో గల 45వ వార్డు సచివాలయం నుండి పంటకాలువ జంక్షన్ వరకు డ్రైనేజీ నిర్మాణం చేయాలని కోరుతున్నాను.

**కుమారి కేశినేని శ్వేతా చౌదరి, 11వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.38, తేది.07-09-2022 నందు త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

56/331- కరణం గారి బజార్ నందు బాబా రెసిడెన్సీ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన మురుగునీరు పొంగిపొర్లడం వలన స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున కొత్త పైపు లైన్లు, మ్యాన్ హోల్ నిర్మించాలని కోరుతున్నాను.

**కుమారి కేశినేని శ్వేతా చౌదరి, 11వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.39, తేది.07-09-2022 నందు త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

57/332- P&T కాలనీ నందు వాటర్ ట్యాంక్ నుండి కోనేరు చౌదరి వీధి వరకు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన మురుగునీరు పొంగిపొర్లడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున కొత్త డ్రైనేజీ పైపు లైను నిర్మించాలని కోరుతున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.40, తేది.07-09-2022 నందు అమృత్ పథకములో పనులు చేపట్టుటకు ఆఫీసు వారిని ఆదేశించవలసినదిగా కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

58/333- 8వ డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైపు లైన్స్ చిన్నవి అయి ఈ క్రింది తెల్పిన ఏరియాలలో ఓవర్-ఫ్లో అగుచున్నవి. కావున, వెంటనే కొత్త పైపు లైన్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను:

1. గాయత్రి నగర్, అలంకార్ బేకరీ రోడ్డు. 2.ఓల్డ్ 5-రూట్ మరియు3. సిద్దార్ధ నగర్.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.42, తేది.07-09-2022 నందు ఆఫీసు వారిని త్వరితగతిన పని పూర్తి చేయవలసినదిగా ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

59/334- 24వ డివిజన్ లోని గిరిపురం లోని “పంది యోసేబు వీధి” లో (UGD) Under Ground Drainage సమస్యతో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతూ, వర్షాకాలంలో చాలా సమస్యలు తలెత్తుతున్నాయని ఆ వీధి ప్రజలు తెలియజేయడం జరిగింది. కావున ఆ వీధిలోని Under Ground Drainage సమస్యను పరిష్కరించి క్రొత్త UGD Pipe lines వేయాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.43, తేది.07-09-2022 నందు ఆఫీసు వారిని త్వరితగతిన పని పూర్తి చేయవలసినదిగా ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

60/335- 24వ డివిజన్ లోని సీతారాంపురం లోని రిలయన్స్ (Reliance) ప్రక్కన నరసింహనాయుడు వీధిలో Under Ground Drainage సమస్యతో ప్రజలు ప్రతిరోజు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ వర్షాకాలంలో ఆ డ్రైనేజీ నీరు పొంగుతూ ఉండటంతో చాలా ఇబ్బందిగా ఉన్నదని ప్రజలు తెలియజేశారు. కావున ఆ వీధి లో క్రొత్త UGD పైపు లైన్స్ వేయాలని ఈ సమస్యను పరిష్కరించగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.44, తేది.07-09-2022 నందు ఆఫీసు వారిని త్వరితగతిన పని పూర్తి చేయవలసినదిగా ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

61/336- 24వ డివిజన్ లోని గాంధీ బొమ్మల సెంటరు నందు స్వీట్ మ్యాజిక్ ప్రక్కన రోడ్డు RCM చర్చి రోడ్డు లోని ప్రజలు డ్రైనేజీ సమస్యతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మరియు CC రోడ్డు కూడా బాగా గుంటలతో అస్తవ్యస్తముగా ఉన్నందున ఆ రోడ్డు లోని ప్రజలు నడవడానికి ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. కావున, సదరు పైన తెలుపబడిన UGD పైపు లైన్స్ మరియు కొత్తగా CC రోడ్డు వేయాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.47, తేది.07-09-2022 నందు ఆఫీసు వారిని త్వరితగతిన పని పూర్తి చేయవలసినదిగా ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

62/337- కార్మిక నగర్ నందు మంచి నీటి సదుపాయం లేని ప్రదేశాలల్లోమంచి నీటి పైపులను వేసి అక్కడి ప్రజలకు త్రాగు నీటి సమస్యను పరిష్కరించగలరని అధికారులను కోరుతున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి మరియు సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.48, తేది.07-09-2022 నందు ఆఫీసు వారిని త్వరితగతిన పని పూర్తి చేయవలసినదిగా ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

63/338- వాంబేకాలనీ 60వ డివిజన్ లో అమర్ నాథ్ రెసిడెన్స్ అపార్ట్ మెంట్స్ వద్ద యు.జి.డి. లైన్ లేనందున కొన్ని కుటుంబాల వారు ఇబ్బందిపడుచున్నారు. కావున, అక్కడ యు.జి.డి. లైన్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి మరియు సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.50, తేది.07-09-2022 నందు ఆఫీసు వారిని త్వరితగతిన పని పూర్తి చేయవలసినదిగా ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

64/339- 22వ డివిజన్ లోని స్వర్గపురి కట్టెల విభాగంలో స్నానాలు చేసే వాటర్ ట్యాంక్లాలు పెచ్చులుఊడిపోయినవి. వాటర్ పంపులు మరియు పైపులు, దహనం చేసే షెడ్లు కారి పోతున్నాయి. కావున వాటితో పాటుగా దహనం చేసే ఫ్లాట్ ఫార్మ్స్ నూతనంగా నిర్మించగలరు.

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి మరియు సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.51, తేది.07-09-2022 నందు పరిశీలించి తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

65/340- స్వర్గపురిలో కంప్యూటర్ రూము పాతది అవ్వడం వలన, వర్షపునీరుపడటం వలన శిధిలావస్థలో వున్నది. దానిని మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి మరియు సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.52, తేది.07-09-2022 నందు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

66/341- 22వ డివిజన్ లోని బై రెడ్డి వారి వీధిలో డ్రైనేజ్ వ్యవస్థ బాగాపాడైపోయినది. ఆ రోడ్డులో ట్రాఫిక్ అధికంగా ఉండుట వలన డ్రైనేజ్ వ్యవస్థ దెబ్బతిని పొంగి పొర్లుతున్నవి. కావున, నూతన డ్రైనేజ్ లైన్స్ వేయవలసిందిగా ప్రతిపాదన.

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.53, తేది.07-09-2022 నందు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

67/342- భ్రమరాంబపురంలోని మలేరియా హాస్పిటల్ దగ్గర అప్పల నరసమ్మ వీధిలో నూతన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి మరియు సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.54, తేది.07-09-2022 నందు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

68/343- భగత్ సింగ్ రోడ్డు, ఆలీ బేగ్ స్ట్రీట్ నందు మంచి నీటి పైపు లైన్ వేయవలసినదిగా కోరడమైనది.
గతములోవున్న పైప్ లైన్ పాడైపోయినది. కావున, స్థానికుల విజ్ఞప్తి మేరకు కొత్త లైన్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.55, తేది.07-09-2022 నందు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

69/344- వరాలమ్మ వీధిలో పాడైపోయిన బోరింగ్ లు బాగు చేయవలసినదిగా కోరడమైనది.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి మరియు సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.56, తేది.07-09-2022 నందు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

70/345- భగత్ సింగ్ రోడ్డు నుండి బోయపాటి మాధవరావు వీధి దాకా పోయిన మ్యాన్ హోల్స్ బిళ్ళలు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి మరియు సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.57, తేది.07-09-2022 నందు ఆఫీసు వారిని త్వరితగతిన పని పూర్తి చేయవలసినదిగా ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

71/346- 35వ డివిజన్ పెజ్జోనిపేటలోని వంగర సుందర రావు వీధిలో వున్న యు.జి.డి. లైన్స్ గడచిన 8 నెలల నుండి తరచుగా బ్లాక్ అగుచున్నవి. కావున, యు.జి.డి. లైన్స్ మరియు రోడ్డును వెంటనే వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. మరియు సి.కె. రెడ్డి రోడ్డు వెంబడి వున్న ఇళ్ళకు యు.జి.డి. కనెక్షన్ లేనందున ఆ ఇళ్ళ వారికి కూడా వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.58, తేది.07-09-2022 నందు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

72/347- 3వ డివిజన్ లో ఉన్న కొండప్రాంత వాసులకు సరిగ్గా మంచినీరు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. కావున కొన్ని చోట్ల బూస్టర్ మరియు కొన్ని చోట్ల పైప్ లైన్స్ పెద్దవి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.59, తేది.07-09-2022 నందు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

73/348- 3వ డివిజన్ లోని (1) నాగార్జున నగర్ 4వ రోడ్డు జంక్షన్ పరిణయ కళ్యాణమండపం, 5వ రోడ్డు, 6వ రోడ్డు, ఆయుష్ హాస్పటల్ రోడ్డు టవర్స్.

(2) కామినేని నగర్ - మట్టి రోడ్డు, నియర్ VMC స్కూల్ దగ్గర

(3) లూర్దు నగర్ - మేరీ మాత గుడి రోడ్డు దగ్గర డౌన్ రోడ్డు

(4) హరిజనవాడ - సాయి మెస్ జంక్షన్ రోడ్డు నుండి సచివాలయం రోడ్డు.

పై రోడ్లకి క్రొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు కొన్ని రోడ్లకి UGD కనెక్షన్లు కూడా ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పుప్పాల నరసకుమారి, 21వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను తీర్మానము నెం.673 గా ది.18-12-2021న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు ప్రవేశపెట్టగా కౌన్సిల్ వారు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా, క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.80, తేది.23-09-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

74/349- 21వ డివిజన్ పరిధిలోని పద్మావతి ఘాట్ దగ్గర శివాలయం వీధిలో మాజీ కార్పోరేటర్ శ్రీ మేడా రాములు గారు రెండు పర్యాయాలు పనిచేసి డివిజన్ అభివృద్ధికి కృషి చేసియున్నారు, వారు దివంగతులైనారు. వారు ప్రజలకు స్థానిక అభివృద్ధికి చేసిన కృషిని, సేవలను దృష్టిలో వుంచుకొని స్థానిక ప్రజల కోరిక మేరకు ఈ వీధికి "మేడా రాములు వీధి" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.90, తేది.23-09-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

75/350- స్థానికముగా వున్న R.T.C. బస్ డిపో ఎదురుగా (బైపాస్ రోడ్డు) వున్న ప్రాంతములో వున్న స్థానికులు అనగా డోర్ నెం.3-1-216/30 గల ప్రజలు, వారు నివసిస్తున్న ప్రాంతమునకు "శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ" గా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నారు.

కావున, సదరు ప్రాంతమును పరిశీలించి "శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ" అని పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి పెనుమత్స శిరీష, 31వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.91, తేది.23-09-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

76/351- దివంగత కీ.శే. కామ్రేడ్ కాకర్లపూడి సుబ్బరాజు గారు, మాజీ విజయవాడ (పశ్చిమ) నియోజకవర్గ శాసన సభ్యులు, విజయవాడ నగర భారత కమ్యూనిస్ట్ పార్టీ (సి.పి.ఐ) నగర అధ్యక్షులు మరియు సదరు పార్టీలో అనేక పదవులను పొంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగకరమైన కార్యక్రమములను అందించి మరియు విజయవాడ నగర అభివృద్ధి కొరకు పాటుపడియున్నారు. సదరు కామ్రేడ్ కాకర్లపూడి సుబ్బరాజు గారు అనారోగ్యముతో ది.15.04.2021వ తేదిన పరమపదించినారు. కావున, వారికి గౌరవ సూచకముగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, వారి గౌరవార్ధం కాంస్య విగ్రహమును నిర్మించదలచి సదరు విగ్రహమును నిర్మించుటకు అయోధ్యనగర్ లోని చెన్నారెడ్డి స్థూపం వద్ద నిరుపయోగముగా వున్న స్థలమును పరిశీలించి సదరు కాంస్య విగ్రహము నిర్మించుటకు ప్రతిపాదించుచున్నాను. (ఇందుతోపాటు క్షత్రియ సేవా సంఘం వారు సమర్పించిన లేఖను జతపరచడమైనది)

**శ్రీమతి పెనుమత్స శిరీష, 31వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.92, తేది.23-09-2022 నందు ఆమోదిస్తూ కమీషనరు గారు వెంటనే తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

77/352- N.T.R. జిల్లా త్రో బాల్ అసోసియేషన్ వారు వారి కార్యకలాపములు నిర్వహించుటకు ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియంలో రూము కేటాయించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ త్రో బాల్ అసోసియేషన్ వారు సమర్పించిన లేఖ ననుసరించి, వారి యొక్క అసోసియేషన్ కు రూము కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. (ఇందుతోపాటు ఆంధ్రప్రదేశ్ త్రో బాల్ అసోసియేషన్ వారు సమర్పించిన లేఖను జతపరచడమైనది)

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.93, తేది.23-09-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

78/353- గతములో కార్పోరేటర్ గా, నాయకుడిగా మరియు ప్రాంత పెద్దగా అనేక సేవలను అందించిన, అందిస్తున్న శ్రీ సంగెపు కోటినాగులు గారి పేరును కుమ్మరి బజార్ లోని డోర్ నెం.46-2-6 నుండి

45-1-6/2 వరకు గల వీధికి "శ్రీ సంగెపు కోటినాగులు వీధి" గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.7, తేది.24-09-2022 నందు ప్రత్యేకముగా బడ్జెట్ కేటాయించవలసినదిగా కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

79/354- మహిళాభ్యుదయ కమిటీ పరిధిలోని అంశములను దృష్టినందుంచుకొని నగరపాలక సంస్థ బడ్జెట్ నుండి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.8, తేది.24-09-2022 నందు స్లమ్ ఏరియాలలో నగరపాలక సంస్థ వారి యొక్క అనువైన ప్రదేశాలను గుర్తించి వాటిలో కుట్టు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

80/355- విజయవాడ ప్రాంతములో నివసించుచున్న మహిళల అభ్యున్నతికి జరుగుచున్న కృషిలో భాగంగా, కుట్టు శిక్షణా కేంద్రములను ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.9, తేది.24-09-2022 నందు స్లమ్ ఏరియాలలో నగరపాలక సంస్థ వారి యొక్క అనువైన ప్రదేశాలను గుర్తించి వాటిలో కుట్టు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:**

81/356- గతములో వి.యం.సి. ఆధ్వర్యములో గల యు.సి.డి. విభాగము ద్వారా మహిళలకు అనేక స్వయం ఉపాధి శిక్షణా తరగతులు నిర్వహించటం జరుగుచుండెడివి. అందులో కుట్టు శిక్షణా కేంద్రములు ప్రధానమైనవి. అటువంటి కుట్టు శిక్షణా కేంద్రములు నగర వ్యాప్తముగా నిర్వహించుటకు మరియు 4వ డివిజన్ యందు కూడా నిర్వహించుటకు చర్యలు గైకొనవలసినదిగా కోరుచున్నాను.

**సెక్రటరీ,**

**విజయవాడ నగరపాలక సంస్థ.**

టు:

అందరు వార్డు మెంబర్లకు,

కో-ఆప్టెడ్ మెంబర్లకు

మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,

గౌరవ మేయరు గారికి,

డిప్యూటీ మేయరు గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,

,, అందరు శాఖాధిపతులకు,

,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, కమీషనరు, ఐలా, జవహర్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) for the Council Meeting Dt.31-10-2022**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPI(M) ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు :**

82/357- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నగర ప్రజలకు వినోదాన్ని, ఆహ్లాదాన్ని అందించడానికి నిర్మించిన, ప్రసిద్ది చెందిన రాజీవ్ గాంధీ నగరపాలక సంస్థ పార్కు గత 2 సం. ల నుండి కోవిడ్ – 19 వ్యాధి కారణంగా నగర ప్రజలకు వినోదాన్ని కల్గించే రాజీవ్ గాంధీ పార్కు ఎంట్రన్స్ నిలిపి వేయడం వలన నగర ప్రజలకు ఉపయోగంలో లేదు. ప్రస్తుతం పార్కు పునః ప్రారంభించడం, ప్రవేశ రుసుము టికెట్ రేట్లు రెట్టింపు చేయడం జరిగింది. దీనివలన పేద, మధ్య తరగతి ప్రజలు రాజీవ్ గాంధీ పార్కుని ఉపయోగించుకొనుటకు భారంగా ఉన్నది.

కావున, రాజీవ్ గాంధీ నగరపాలక సంస్థ పార్కు ఎంట్రన్స్ ఫీజు, పార్కింగ్ వాహనాల ఫీజులు పాత రేట్లు కొనసాగించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

83/358- విజయవాడ నగరం వివిధ డివిజన్ లలో జరిగిన అగ్ని ప్రమాదాల కారణంగా నివాస గృహాలు అగ్నికి దగ్ధమై సర్వం కోల్పోయి నిరాశ్రయులైన నివాస గృహ బాధితులందిరికీ నివాస గృహాలు నిర్మించి అప్పగించాలని మరియు ఆ కుటుంబాలకు తక్షణమే తగిన ఆర్థిక సహాయం మంజూరు చేసి రాష్ట్ర ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి , 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

84/359- డివిజన్ లో ఈ క్రొత్త కౌన్సిల్ ఏర్పడిన నాటి నుండి పెండింగ్ లో వున్న రోడ్డు వర్క్స్ వెంటనే పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

85/360- కార్పోరేటర్ కి కేటాయించిన బడ్జెట్ ను వెంటనే విడుదల చేసి డివిజన్ లో వర్క్స్ జరిగేటట్లు చూడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

86/361- 16, 17, 18 డివిజన్ లకు సంబధించిన అవుట్ ఫాల్ డ్రైన్ వాటర్ కృష్ణా నది వరద వచ్చినపుడు గేట్లు మూసివేయడం వలన వర్షం నీరు మరియు మురికి నీరు రెండూ కలిసి ప్రవహించడం వలన వాటర్ ఎక్కువై వెనుకకు వచ్చి అక్కడ నివసిస్తున్న ఇళ్ళలోకి ప్రవహిస్తున్నాయి. దీనివలన చాలా ఇబ్బంది కలుగుచున్నది. కనుక, ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

87/362- బాపనయ్య నగర్, రాధా నగర్ 1st లైనులో రోడ్డు మొదలులో ఎత్తుగా ఉన్నందున మనుషులు, బండ్లు దిగడానికి ఇబ్బందిగా ఉంది. కావున మా యందు దయ ఉంచి సదరు BT రోడ్డును సరిచేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

88/363- 17వ డివిజన్ లోని తారక రామానగర్ లో నిర్మించిన రిటైనింగ్ వాల్ దగ్గర మురుగునీరు వెళ్ళుటకు కాలువలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

89/364- 17వ డివిజన్ లోని పరిమళ హాస్పటల్ ప్రక్కన గల ఖాళీ స్థలం స్థానికులకు ఉపయోగపడే విధముగా కాంప్లెక్స్ మరియు జిమ్ ను మరియు గ్రంధాలయము నిర్మించుటకు అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

90/365- 17వ డివిజన్ లో UGD పైప్ లైన్స్ డోర్ నెం.41-29/1-1 నుండి డోర్ నెం.41-29/6-6 వరకు గల 6 రోడ్లకు ఉన్న పైప్స్ అన్నియూ నిరుపయోగముగా ఉన్నది. సదరు పైప్ లైన్స్ అన్నియూ 20 సం.ల క్రితమువి.

ప్రతిరోజూ సదరు వీధులలో పైప్ లైన్స్ సిల్ట్ పొంగుచున్నది. దీనివలన ప్రజలు అసౌకర్యమునకు గురి అగుచున్నారు.

కావున అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పెనుమత్స శిరీష, 31వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :**

91/366- 31వ డివిజన్ లోని ఎక్కువ పేదవారు నివసిస్తున్న ప్రాంతము పసుపుతోట ఏరియా.

సదరు ప్రాతములోని ప్రజలకు అందుబాటులో వుండే విధముగా ఒక కమ్యూనిటీ హాలు నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బలసాని మణిమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

92/367- 35వ డివిజన్ CK రెడ్డి రోడ్డు వెంబడి గల కాలవగట్టు ప్రాంతము చాలా అస్తవ్యస్తముగా వుండటం వలన దోమలు మరియు మురునీరు వలన డివిజన్ లో ప్రజలకు చాలా ఇబ్బందిగా వున్నది. కావున ప్రజలు విన్నపము మేరకు ఆ ప్రాంతములో ఒక వాకింగ్ ట్రాక్ మరియు పిల్లలు ఆడుకునేందుకు అందమైన పార్కు నిర్మించి డివిజన్ లో గల రజకులకు ఒక వైపు దోభీఖానా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను మరియు షాపులు కూడా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

93/368- 35వ డివిజన్ కరుణ హోటల్ సెంటర్ నందు ఉన్నటువంటి సులభ కాంప్లెక్స్ వాడకంలో లేదు. కావున ఆ కాంప్లెక్స్ ప్లేసులో చిన్న షాపులు ఏర్పాటు చేసి అక్కడ వున్న చేరు వ్యాపారస్తులకు ఆ షాపులు అందుబాటు లోకి తీసుకొని రావలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

94/369- 35వ డివిజన్ లో పెజ్జోనిపేట ఏరియాలో ఉన్నటువంటి అంగన్వాడీ శానిటరీ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయములో ఉన్నది. కావున అంగన్వాడీ స్కూల్ మరియొక ప్రదేశములోకి మార్చి శానిటరీ సిబ్బంది వారి కార్యాలయము వారికి అందచేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బంకా శకుంతలా దేవి, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :**

95/370- 25వ డివిజన్ లోని అరండల్ పేట లోని శ్రీకృష్ణదేవరాయలు కాంప్లెక్స్ నందు బాత్ రూమ్స్ లేక షాపుల వాళ్ళు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున శ్రీకృష్ణదేవరాయలు కాంప్లెక్స్ నందు బాత్ రూమ్స్ నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**ది.31-10-2022 సోమవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

96/371- విజయవాడ నగరపాలక సంస్థ 15వ ఆర్ధిక సంఘం 2020-2021 సంవత్సరమునకు గాను కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగం వారి సర్క్యులర్ Roc.No. 4561427/2021/Q2-4, Dt.09.09.2021న 31 పనులకు గాను రూ.31,00,00,000.00 Annual Development Plans (ADPs) towards Improvement of Ambient Air Quality-for the year 2020-21 (1st Installment) గాను కేటాయించి నారు .

తదుపరి విజయవాడ నగరపాలక సంస్థ 15వ ఆర్ధిక సంఘం 2020-2021 సంవత్సరమునకు గాను కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగం వారి సర్క్యులర్ Roc.No.4617740/RADP/2021/Q2-1,Dt.17.08.2021 **Revised** Annual Development plans (ADPs)-Improvement of Ambient Air Quality-for the year 2020-21 (1st Installment) ద్వారా 17 పనులకు గాను రూ.19,00,00,000/- లను కేటాయించినారు. ఈ మంజూరు చేసిన పనులలో వరుస సంఖ్య 1 నందలి 2 వ పనికి స్థానిక12 వ డివిజన్ లో పటేల్ రోడ్డు) యనమలకుదురు (యం.జి రోడ్డు నుండి బందర్ కెనాల్ వరకు ఇరు ప్రక్కల Foot paths వేయుటకు గాను 5 సార్లు టెండర్ పిలిచినను టెండర్స్ లో ఏవరు పాల్గొనలేదు .తదుపరి ది.23-08-2022న విజయవాడ నగర పాలక సంస్థ కమీషనర్ గారి అధ్యర్యములో జరిగిన రివ్యూ మీటింగ్ నందు పటేల్ రోడ్డు) యనమలకుదురు (ఫుట్ పాత్ పనికి బదులుగా పోలీ క్లినిక్ రోడ్ నకు ఇరు వై పులా Paver Blocks వేయుటకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద ఉంచడమైనది.

రద్దు చేయవలసిన పని వివరములు:

| S.No. | Division No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|---|
| 1 | 12 | Providing Foot paths on both sides to Patel road (Yanamalakuduru Road) from MG road Bundar Canal in New 12th division in circle-III area. | 100.00 |

రద్దు పరచవలసిన పని స్థానములో విజయవాడ నగరపాలక సంస్థ వారు ఎంపిక చేసిన పని వివరములు:

| S.No. | Division No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|---|
| 1 | 8 | Providing End to End Paver Blocks on both sides to Pinnamaneni Poly clinic road from Mother Theresa Statue to National Highway service road in New 8th Division in circle-III area. | 100.00 |

కావున ప్రొ.నెం.4617740/RADP/2021/Q2-1,Dt.17.08.2021 నందలి15 వ ఆర్ధిక సంఘం 2020-2021 సంవత్సరమునకు ఆమోదించిన వరుస సంఖ్య 1 నందలి 2వ పని యనమలకుదురు రోడ్డును రద్దు పరచుచూ దాని స్థానములో పైన తెలిపిన పిన్నమనేని పోలీక్లినిక్ రోడ్ నకు ప్రతిపాదించిన అంచనా రూ.1,00,00,000/-లు నిధుల స్థానములో మంజూరు చేయుటకు

ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిలు వారి అనుమతికి లోబడి ది.11.10.2022న గౌ.మేయరు గారు ముందస్తుగా అనుమతి ఇవ్వడమైనది.

కావున సదరు చర్యను ర్యాటిఫై చేయుట కొరకు వ్రాసిన ప్రియాంబులు ను కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(Rc.EE-III/117065/2022)

97/372- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో వున్న వర్షపు నీటి డ్రైన్లను పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్, విజయవాడ వారు 462 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగినది. దానిలో భాగంగా పుల్లేరు డ్రైన్ ను విజయ నగర్ కాలనీ జంక్షన్ నుండి హరిజనవాడ జంక్షన్ వరకు కొంత మేర డ్రైన్ల పనిని పూర్తి చేసి యున్నారు. కానీ పూర్తి గా వినియోగం లోకి తేవడం జరగలేదు.

ఇందు నిమిత్తం విజయవాడ నగర పాలక సంస్థ కమీషనరు గారు పైన తెలిపిన ప్రాంతమును పర్యవేక్షించి మొదటగా పుల్లేటి కట్ట రోడ్డు నుండి ఏలూరు రోడ్డు వరకు గల డ్రైన్ల నిర్మాణాన్ని పూర్తి చేయుటకు అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చియున్నారు.

కావున ప్రజల అవస్యకత దృష్ట్యా కమీషనరు గారి ఆదేశముల ప్రకారము పుల్లేటి కట్ట రోడ్డు నుండి ఏలూరు రోడ్డు వరకు వున్న డ్రైన్ల పనికి అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S. No. | Name of Work | Est. Amt. in Rupees |
|---|---|---|
| 1 | Construction of storm water drain to Pulleru drain from Pulleti Katta Road Junction to Existing Culvert on Eluru Road in 3rd Division.<br>(Rc.EE3/107263/2022) | 80,00,000.00 |

(Rc.EE3-107263/2022)

పైన తెలిపిన పనులకు అగు వ్యయము రూ.80,00,000/-లను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం కోరుతూ వ్రాసిన ప్రియాంబులు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

98/373- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి ఆదేశముల మేరకు ఓల్డ్ డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ నియర్ వెహికల్ డిపో దగ్గర చెత్త చేరకుండా గాంధీ హిల్స్ వద్ద అవుట్ ఫాల్ డ్రెయిన్ కు అడ్డంగా మెకానికల్ ఎస్కలేటర్ స్క్రీన్‌ను ఏర్పాటు చేయాలని తెలిపినారు .

ఎగ్జిక్యూటివ్ అథారిటీ సూచనల మేరకు ఉన్నతాధికారులతో కలిసి సైట్‌ని పరిశీలించి, ప్రస్తుతం ఉన్న అవుట్‌ఫాల్ డ్రెయిన్‌ను కొలతలు వేసి "విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ గాంధీ హిల్స్ వద్ద మెకానికల్ ఎస్కలేటర్ స్క్రీన్ తయారీ, సరఫరా, డెలివరీ మరియు ఏర్పాటుకు స్థానిక ధరల (Quotation sales) ఆధారంగా ఈ క్రింది నిబంధనలతో అంచనా తయారు చేయడమైనది.

A) ఎస్కలేటర్ డబుల్ కన్వేయర్ బెల్ట్ బాడీ 28 అడుగుల పొడవు 3-1/2 మీటర్ల వెడల్పు మరియు 2-1/2 అడుగుల ఎత్తు 6/4 SS.

B) 5mtrs పొడవు 0.9mtrs వెడల్పు 0.45mtrs ఎత్తు 6mm చేక్డ్ ప్లేట్ తో లిఫ్టింగ్ ప్లాట్ ఫారమ్ మొదలైనవి.

C) ఎస్కలేటర్ బాడీ రోలర్ లు 12" డయా 40" పొడవు – 1.25మీ మరియు 1 మీటర్ల పొడవు రోలర్ లు మరియు రెండు వైపులా 300మిమీ డయా రన్నింగ్ షాఫ్ట్ లు బేరింగ్ బ్రాకెట్ లు.

D) ఎస్కలేటర్ బాడీ రోలర్ లు 1.25మీ మరియు 1 మీటరు పొడవు రోలర్ లు మరియు బేరింగ్ బ్రాకెట్లతో రెండు వైపులా 150 నిమిషాల రన్నింగ్ షాఫ్ట్.

E) 4 ప్లై కన్వేయర్ బెల్ట్ 12mm మన్దమ్ 1.25 మీటర్లు మరియు 1 మీటర్ వెడల్పు, 450 సంఖ్యల పళ్ళు సెట్ -3 సెం.లు 1050 సెం.లు బోల్టులు, నట్స్ మరియు వాచర్ లు.

F) ఎస్కలేటర్ మెషిన్ 105 అడుగుల పొడవు, 4" వెడల్పు, 7" ఎత్తు 1mm పాలిష్ షీట్.

పై నిబంధనల ప్రకారం "**Manufacture, supply ,delivery and erection of Mechanical escalator Screen across Drain at beside hill in Nehru Road Circle-1 Area"** పనిని మున్సిపల్ నిధుల నుండి చేపట్టుటకు తయారు చేసిన అంచనా మొత్తము **రూ.73,20,000/-** డబ్బై (అక్షరాలా డబ్బై మూడు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే) GST@%18, QC@%1.99, QC పై GST@ %18మరియు NAC@%0.1 తో అన్ని పన్నులు కలిపి తయారు చేసిన అంచనా మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు మరియు పరిపాలన అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్ .సి .E3-118970/2022)

99/374- శ్రీ కె.కృష్ణ గారు విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము వర్క్ ఇన్స్ పెక్టర్ గ్రేడ్-I గా పని చేయుచున్నానని తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొన్నందున తనను ది:31-10-2022 నుండి అమలయ్యే విధముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, రూల్ నెం.43 ఆఫ్ Andhra Pradesh State Revised Pension Rules ప్రకారము సదరు అర్జీని నోటీసుగా భావించి పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

Andhra Pradesh State Revised Pension Rules-43 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 20 సంవత్సరముల సర్వీసు పూర్తై ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుందురు. సదరు అర్జీదారుడు శ్రీ కె.కృష్ణ గారు ది.02-09-1988 నందు వర్క్ ఇన్స్ పెక్టర్ గ్రేడ్-IV గా సర్వీసు నందు చేరియున్నారు. దరిమిలా వర్క్ ఇన్స్ పెక్టర్ గ్రేడ్-III, వర్క్ ఇన్స్ పెక్టర్ గ్రేడ్-II మరియు వర్క్ ఇన్స్ పెక్టర్ గ్రేడ్-I గా పదోన్నతి పొంది ప్రస్తుతము వర్క్ ఇన్స్ పెక్టర్ గ్రేడ్-I గా విధులు నిర్వర్తించుచున్నారు. ఇప్పటికి 33 సంవత్సరముల సర్వీసు పూర్తి అయి వున్నది. వారి పుట్టిన తేది:04-08-1963గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది.31-08-2025 వరకు సర్వీసు మిగిలియున్నది. పైన పేర్కొన్న రూల్ నెం.43 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసి యున్నందున, 20 సం.ల సర్వీసు పూర్తి అయి ఉన్నందున వారు స్వచ్ఛంద పదవీవిరమణకు అర్హులు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకుగాను ది:18-08-2022న నోటీసు జారీ చేసిన దరిమిలా ది:12-09-2022న వారి లేఖ ద్వారా సదరు పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీ కె.కృష్ణ గారు ధృవీకరించియున్నారు. అర్జీదారుడు ప్రస్తుతము వర్క్ ఇన్స్పెక్టర్ గ్రేడ్-I గా విధులు నిర్వర్తించుచున్నందున వారి నియామక అధికారము కౌన్సిల్ వారిదై యున్నందున సదరు శ్రీ కె.కృష్ణ,

వర్క్ ఇన్స్పెక్టర్ గ్రేడ్-I వారిని ది.31-10-2022 సాయంత్రము నుండి పదవీ విరమణ చేయుటకు అనుమతించినందున ర్యాటిపై చేయవలసినదిగా వ్రాసిన ఆఫీసు వారి సూచనను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.C5-113760/2022 -- E.No.14477)

100/375- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రముఖ పర్యాటక ప్రదేశము అయిన గాంధీ హిల్ ను జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యములో గల గాంధీ హిల్ ఫౌండేషన్ కమిటీ వారు విజయవాడ నగర పాలక సంస్థకు స్వాధీనపరచి యున్నారు (CR.No.122, Dt.12-02-2020).

గాంధీ హిల్ నందు గల ప్లానిటోరియం గత కొన్ని సంవత్సరములగా వాడుకనందు లేదు. కావున ఈ ప్లానిటోరియంనకు మరమత్తులు చేసి ఉపయోగములోకి తెచ్చిన యెడల గాంధీ హిల్ నకు సందర్శకులు పెరుగుదురు, తద్వారా గాంధీ హిల్ యొక్క ఆదాయము పెరుగును.

కావున, అధికారుల ఆదేశముల ప్రకారము గాంధీ హిల్ ప్లానిటోరియం నకు కావలసిన ప్లానిటోరియం ప్రొజెక్టర్ మరియు ఆడియో సిస్టమ్ ను ఏర్పాటు చేయుటకు ఈ క్రింది విధముగా అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Description | Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | Supply and installation of planetarium projector including Audio system. | 82.00 |

కావున పైన తెలిపిన పనికి అగు ఖర్చు రూ.82.00 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి కేటాయించుటకు ఈ ప్రతిపాదనను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E3-PD3(Parks)-119495/2022)

101/376- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 46వ డివిజన్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరియు కొండ ప్రాంత ప్రజల నీటి సమస్యను తొలగించుటకై యానాదుల బజార్ కొండ ప్రాంతంలో 455 కిలో లీటర్లు సామర్థ్యం గల GLSR నిర్మించుట కొరకు అంచనాలు తయారు చేయవలసిందిగా అధికారులు ఆదేశించినారు.

కావున, అధికారుల ఆదేశాల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR-2022-2023 రేట్ల ప్రకారము రూ.170.00 లక్షలు వచ్చి యున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 46వ డివిజన్ లో యానాదుల బజార్ కొండ ప్రాంతంలో 455 కిలో లీటర్లు సామర్థ్యం గల GLSR నిర్మించుట గురించి. | 170.00 |
| | మొత్తము | 170.00 |

అంచనా విలువ రూ.170.00 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ 2022-23 సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-119593/2022)

102/377- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధి లోని 46వ డివిజన్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ట్యాంక్ మరియు ప్రజల భద్రత కొరకై యానాదుల బజార్ కొండ ప్రాంతంలో కొత్తగా నిర్మించబోయే 455 కిలో లీటర్లు సామర్ధ్యం గల GLSR కు రిటైనింగ్ వాలు నిర్మించుట కొరకు అంచనాలు తయారు చేయవలసిందిగా అధికారులు ఆదేశించినారు.

కావున, అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనా చేయగా SSR 2022-23 రేట్ల ప్రకారము రూ.74.92 లక్షలు వచ్చి యున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 46వ డివిజన్ లో యానాదుల బజార్ కొండ ప్రాంతంలో కొత్తగా నిర్మించబోయే 455 కిలో లీటర్లు సామర్ధ్యం గల GLSR రిటైనింగ్ వాలు నిర్మించుట గురించి. | 74.92 |
| | మొత్తము | 74.92 |

అంచనా విలువ రూ.74.92 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-119594/2022)

103/378- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 61వ డివిజన్ నందు, శాంతి నగర్ మెయిన్ రోడ్ , ఇంటర్నల్ మెయిన్ రోడ్ (నాగేంద్ర స్వామి గుడి రోడ్) మరియు రవీంద్ర థియేటర్ ఎదురుగా గల రోడ్లు పూర్తిగా పాడై ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బందికరముగా ఉన్నందున స్థానిక ప్రజల ఫిర్యాదుపై విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు. ఈ ప్రాంతంలో తారు రోడ్లు సుమారు 10 సంవత్సరముల క్రితం వేయబడినవి. అధిక వర్షముల వలన మరియు పెరిగిన వాహనముల రద్దీ దృష్ట్యా చాలా చోట్ల గుంతలు పడి పూర్తిగా పాడై ఉన్నవి.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2022-23 SSR ను అనుసరించి రూ.84.35 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| **S. No** | **Name of Work** | **Estimate Amount (Rs. in Lakhs)** |
|---|---|---|
| 1. | Renewal of BT Road with Hot Mix Process to Santhi Nagar Main Road, internal main road (Nagendra Swamy Temple Road) and Opp.Ravindra Theater Road in 61st division. | 84.35 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.No.E11-119496/2022)

104/379- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం, వర్క్స్ డివిజన్ II నందు గల సూర్యారావు పేట, సత్యనారాయణపురం, బావాజీపేట మరియు గాంధీనగర్ ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి ట్రంక్ లైను పూర్తిగా పూడుకుపోవుట వలన తరచుగా చాలా ప్రాంతాలలో మ్యాన్ హోల్స్ పొంగిపోవుట జరుగుచున్నది. పైపు లైనులో ఉన్న మట్టి పేరుకుపోయి గట్టిపడుట వలన విజయవాడ నగర పాలక సంస్థ వద్ద ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్వహణ మెషినరీలతో ఎంత ప్రయత్నించిన సమస్య పరిష్కరించుట వీలుపడుట లేదు. దీనివలన స్థానిక ప్రజలకు అసౌకర్యంగా ఉండి, ప్రజారోగ్యమునకు ఇబ్బందికరంగా ఉన్నది.

అండర్ గ్రౌండ్ డ్రైనేజి ట్రంక్ లైను నందు పూడిక తొలగించవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను మార్కెట్ రేట్లను అనుసరించి రూ.77.22 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Cleaning of Sewer Trunk mains of 300mm dia to 900mm dia and manholes at SN puram, Suryaraopeta and Gandhinagar Areas in Works Division II. | 77.22 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు మరియు సదరు అండర్ గ్రౌండ్ డ్రైనేజి ట్రంక్ లైను శుభ్రపరుచుటకు టెండర్ ద్వారా ప్రైవేటు కాంట్రాక్ట్ ఏజెన్సీ వారికి అప్పగించుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది.

(Rc.No.E11-119522/2022)

105/380- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 32వ డివిజన్ నందు, లోటస్ ల్యాండ్ మార్క్ లోని సెక్టార్-1 6వ రోడ్డు మరియు 10వ రోడ్లు బాగా పాడై వాహనములు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నదని స్థానిక ప్రజల ఫిర్యాదుపై విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు. ఈ ప్రాంతంలో తారు రోడ్లు సుమారు 10 సంవత్సరముల క్రితం వేయబడి అధిక వర్షముల వలన మరియు పెరిగిన వాహనముల రద్దీ దృష్ట్యా చాలా చోట్ల గుంతలు పడి పాడై ఉన్నవి.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2022-23 SSR ను అనుసరించి రూ.98.68 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Up gradation of Roads with C.C Surface in road No:- 6 & 10 in Lotus land mark Sector-1 of 32nd Division. | 98.68 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది.

(Rc.No.E11-119171/2022)

**C.R.No.239, తేది.17-08-2022 పై పట్టణ ప్రణాళికా విభాగము వారి ఆఫీసు రిమార్కులు**

**శ్రీమతి షేక్ రహమతున్నీసా గారు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన**

106/381- 38వ డివిజన్ కరకట్ట ప్రాంతము నందు ఫ్లై-ఓవర్ నిర్మాణము తరువాత గతంలో ఇళ్ళు తీసివేసిన చోట ఫ్లై-ఓవర్ పూర్తి అయిన తరువాత షుమారు 30 గజముల స్థలము మిగిలినది. కావున సదరు స్థలము ఆక్రమణలకు గురి కాకుండా ఆ స్థలమును సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి గుడి యొక్క నిర్మాణము కొరకు కేటాయించవలసినదిగా కోరియున్నారు. అందుపై గౌరవ కౌన్సిల్ వారు తీర్మానము నెం.CR.No.MC/2022-2023/239, dt.17-08-2022 ద్వారా ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానము చేసియున్నారు.

**పై అంశముపై ఆఫీసు రిమార్కులు**

శ్రీ సువర్చలా సహిత ఛారిటబుల్ ట్రస్టు వారు విజయవాడ కుమ్మరిపాలెం సెంటర్, రావిచెట్టు సెంటర్ వద్ద 1954వ సంవత్సరంలో విజయవాడ కాపురస్తులు కోయిల్ కార్ గంగోజి, వారి భార్య మీరాబాయి గార్లచే "శ్రీ సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి" గుడిని ప్రతిష్టించి యున్నారు. తదాది నుండి ఈ గుడిని శాశ్వత ధర్మకర్తల ద్వారా నిర్వహింపబడుతూ వున్నది. ఇటీవల ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము శ్రీ కనకదుర్గమ్మ గుడి ప్రక్కన నిర్మించుచున్న ఫ్లై-ఓవర్ బ్రిడ్జి నిర్మాణం నిమిత్తము 2015వ సంవత్సరములో "శ్రీ సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి" గుడి విజయవాడ నగరపాలక సంస్థ వారిచే తొలగించబడినది. "శ్రీ సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి" గుడి యొక్క శాశ్వత ధర్మకర్త అధ్యక్షులైన శ్రీ మల్లంపల్లి శ్రీనివాసరావు గారు సదరు దేవాలయం పునః నిర్మాణమునకు గాను విజయవాడ నగరపాలక సంస్థ ఏరియాలో స్థలమును కేటాయించవలసినదిగా కోరగా కౌన్సిల్ వారి తీర్మానము నెంబరు 24, తేది: 11-09-2019 ప్రకారము "శ్రీ సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి" గుడి ధర్మకర్తల సంఘము ఎన్ క్రోచ్ మెంటుగా వున్న 10.72 చ.మీ. అనగా 12.82 చ.గ. గల స్థలమును కనకదుర్గ ఫ్లై-ఓవర్ బ్రిడ్జి నిర్మాణము కొరకు సేకరించిన స్థలమునకు బదులుగా రెవెన్యూ వార్డు నెం.1, బ్లాకు నెం.7, ఎన్.టి.ఎస్. నెం.379 నందు మునిసిపల్ బంగ్లా పెంకుటిల్లు నందు మిగిలి వున్న స్థలము నుండి 10.86 చ.మీ. (3.048 x 3.563 చ.మీ. = 10.86 చ.మీ.) లేదా 13.00 చ.గ. స్థలమును కేటాయించడమైనది. సదరు కౌన్సిల్ వారి తీర్మానము ననుసరించి "శ్రీ సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి" గుడి నిర్మాణము కొరకు స్థలం కేటాయింపు పై అనుమతి కొరకు ప్రభుత్వము వారిని లేఖ నెం.Rc.G1-125591/2018, dt.09-01-2020 ద్వారా కోరడమైనదని తెలియజేయడమైనది.

**రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ వారి నుండి వచ్చిన ప్రతిపాదనలు**

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశ పెట్టగా తీర్మానము నెం.22, తేది.25-03-2022 లో రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.95, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

107/382- 8వ డివిజన్ లో సిద్ధార్ధ అకాడమీ మరియు మోడరన్ ఫుడ్స్ మధ్యలో డివైడరు కట్ చేసి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు వర్క్ చేసారు. అక్కడ రోడ్డు పాడైపోయి గుంటలు ఏర్పడి డివైడరు

లేకపోవుట వలన ట్రాఫిక్ కు ఇబ్బందిగా వుంటుంది. రోడ్డుకి ప్యాచ్ వర్క్ చేసి వెంటనే డివైడర్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బంకా శకుంతలా దేవి, 25వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.97, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

108/383- 25వ డివిజన్ నందు గల మూర్తి వీధి సిమెంట్ రోడ్డు పూర్తిగా పాడై ప్రజలు చాలా యిబ్బంది పడుచున్నారు. కావున, ఈ వీధిని సి.సి. రోడ్డుగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.98, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

109/384- 8వ డివిజన్ లో Babu Textiles Road, Gayatri Nagar Sakala, Sangeeth Apartments Road కు వెళ్ళు మార్గములో Side drains కోసుకుపోయి వాహనములు వర్షము వచ్చినప్పుడు Side drain లో పడిపోతున్నాయి. మనుషులు కూడా పడిపోతున్నారు. కావున ఆ drain వెంటనే నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.100, తేది.22-10-2022 నందు పని పురోగతిలో వున్నది. ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

110/385- పిన్నమనేని రోడ్డు side drains పూడ్చి వేశారు. మరల చిన్న డ్రైన్స్ కడతాము అన్నారు. రానున్న వర్షాకాలములో 7వ డివిజన్ కొండ ప్రాంతము నుండి వచ్చు నీరు ఈ ప్రాంతము వైపునకు వచ్చి డివిజన్ లో నీరు నిలుచుట వలన ప్రజలకు ఇబ్బంది కలుగుచున్నది. కావున వెంటనే side drains ఏర్పాటు చేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.101, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

111/386- క్రీస్తురాజపురం మెయిన్ డ్రైన్ L&T వారు కొంత భాగమును కట్టకపోవుట వలన "క్రైస్ట్ ద కింగ్" ఇంగ్లీష్ మీడియం స్కూల్ లోకి డ్రైన్ వాటర్ వెళ్ళి పోతుంది. వర్షా కాలంలో స్కూల్ ప్రాంతము చాలా భాగం మునిగి పోతుంది.

కావున వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా మరియు కచ్చా డ్రైన్స్ 5వ డివిజన్ లో నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పుప్పాల నరసకుమారి, 21వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.102, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

112/387- 21వ డివిజన్ లో వర్షా కాలమును దృష్టినందుంచుకొని "మెయిన్ డ్రైన్" లో సిల్ట్ తొలగించవలసినదిగా మరియు సీజన్ వైజ్ గా కచ్చా డ్రైన్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.103, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

113/388- స్థానికంగా వున్న సొరంగ మార్గమునకు ఇరు వైపులా వర్షాకాలములో కొండపై నుండి చెట్లు, మట్టి, రాళ్ళు క్రిందికి జారి పడుచున్నవి.

దీనివలన సదరు మార్గంలో ప్రయాణించే వాహనదారులు మరియు ప్రజలు అనేక ప్రమాదాలకు గురియగుచున్నారు.

సదరు ప్రాంతమును పరిశీలించి కొండపై నుండి చెట్లు, మట్టి, రాళ్ళు క్రిందికి జారకుండా "ఐరన్ నెట్" ను ఏర్పాటు చేయుటకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.106, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

114/389- ఈ క్రింది కల్వర్టులు ఎత్తు పెంచిన యెడల నీరు రోడ్డు పైకి రాకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండును.

1) జాస్తి వెంకట రత్నం వీధి (Tagore రైస్ మిల్లు దగ్గర) తూర్పు వైపున.
2) ముసునూరు నారాయణరావు వీధి (old 5-route) తూర్పు వైపున.
3) Babu textile road కల్వర్ట్ ఎత్తు పెంచి కట్టవలెను.

కావున కల్వర్ట్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.108, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

115/390- హిందూ శ్మశాన వాటిక దగ్గర నుండి గాయత్రి రోడ్డు వరకు 'అవుట్ ఫాల్ డ్రైన్' నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. రిటైనింగ్ వాల్ లీకేజి వలన నీరు నిల్వ ఉండకుండా అవుట్ ఫాల్ డ్రైన్ తప్పనిసరిగా నిర్మించవలసిన అవసరం వున్నది. వరదలు వచ్చినపుడు కృష్ణా వాటర్ రివర్స్ అయినచో "అవుట్ ఫాల్ " డ్రైన్ ఉపయోగం వుంటుంది.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.109, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

116/391- VM రంగా రోడ్డు నుండి గాంధీ కాలనీ లో రఘు రోడ్డు వరకు "అవుట్ ఫాల్ డ్రైన్" కు ఇరు వైపులా గోడను పెంచి "ఐరన్ మెష్" వేయవలసినదిగా కోరుచున్నాను.

డ్రైన్ వాటర్ పొంగినపుడు, వర్షాలు వచ్చినపుడు ఇళ్ళలోనికి నీరు వెళ్ళిపోవుచున్నది. అందువలన తప్పనిసరిగా సదరు "అవుట్ ఫాల్ డ్రైన్" మెరక చేసి పై భాగంలో మెష్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మొహమ్మద్ రెహనా నాహిద్, 19వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.110, తేది.22-10-2022 నందు రోడ్డు ప్యాచ్ వర్కు పనులు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

117/392- 19వ డివిజను పరిధిలో "ఫ్లై-ఓవర్" బ్రిడ్జి నిర్మాణం జరిగినపుడు స్క్వ్యా బ్రిడ్జి క్రింద వున్న సర్వీస్ రోడ్డు పూర్తిగా పాడైపోయినది. మరియు ఒక వైపు సైడ్ డ్రైన్స్ కూడా నిర్మాణం చేసి అభివృద్ధి పరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.112, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

118/393- మాచవరం యారం వారి వీధిలో గల అంబేద్కర్ భవన్ లో పార్కింగ్ మరియు ఫంక్షన్ హాల్ సౌకర్యము కలదు. కానీ, భోజన శాల లేనందున ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున, ఫంక్షన్ హాల్ పైన భోజన శాల నిర్మించవలెనని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి టి.జమలపూర్ణమ్మ, కో-ఆప్షన్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.116, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

119/394- విజయవాడ నగరపాలక సంస్థ, భవానీపురం (39వ డివిజన్) యం.ఆర్.ఓ. ఆఫీస్ సమీపములో వున్న క్రైస్తవుల సమాధుల తోటలో వున్న వాచ్ మెన్ గా పనిచేస్తున్న లింగంగుంట్ల మరియమ్మ, భర్త: బుజ్జి కుమార్లు దాదాపు మూడు తరాల నుండి సమాధుల తోటలో సేవ చేసుకుంటూ నివాసము వుంటున్నారు. సమాధుల తోటలో వారు యిప్పుడు ఉంటున్న వసతి రూము శిధిలావస్థలో వున్నది. వర్షా కాలములో అంతా వర్షపు నీరు చేరి వసతి రూములో నీరు నిల్వ ఉండుట వలన చాలా యిబ్బందికరముగా వున్నది. అందువలన సమాధుల తోటలో పనిచేస్తున్న వారికి వసతి రూము, బాత్రూము ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను. ఈ ప్రతిపాదనతోపాటు నిజమైన పరిస్థితి చూడటానికి ఫోటోలు కూడా జత చేయుచున్నాను.

**శ్రీమతి టి.జమలపూర్ణమ్మ, కో-ఆప్షన్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.117, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

120/395- విజయవాడ నగరపాలక సంస్థ విద్యాధరపురం (46వ డివిజన్) చనుమోలు వెంకట్రావు ఫ్లై ఓవర్ వంతెన క్రింద వున్న శ్రీ కృష్ణ నగర్ (చల్లా వెంకయ్య వీధి) డోర్ నెం.5-6-59/113 వద్ద నుండి డోర్ నెం.4-4-1/9ఎ ఇంటి వరకు రెండు వైపులా మురుగు కాలువ మరియు సి.సి. రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను. ఈ ఏరియాలో చిన్న చిన్న ఇండస్ట్రీస్ కూడా వున్నవి. ఇంకా బాగా అభివృద్ధి చెందాలంటే సి.సి. రోడ్డు వేయవలసిన అవసరము ఎంతైనా వున్నది.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.118, తేది.22-10-2022 నందు UGD పనులు చేపట్టుటకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

121/396- భగత్ సింగ్ రోడ్డు చివర కొండ ప్రక్కన అండర్ గ్రౌండ్ పైప్ లైన్ మరియు సి.సి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.119, తేది.22-10-2022 నందు UGD పనులు చేపట్టుటకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

122/397- మేయర్ టి. వెంకటేశ్వర రావు వీధి ప్రక్క సందు పొనుగుపాటి శ్రీనివాస రావు వీధిలో 6 అడుగుల వెడల్పు, 80 మీటర్ల పొడవున అండర్ గ్రౌండ్ డ్రైనేజి లైన్, సి.సి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.120, తేది.22-10-2022 నందు UGD పనులు చేపట్టుటకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

123/398- బ్రహ్మానంద రెడ్డి నగర్ కాంప్లెక్స్ వెనుక గల కరెంటు ఆఫీస్ ఎదురు సందు నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సి.సి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి షేక్ రహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.121, తేది.22-10-2022 నందు కర్మల భవనము నిర్మాణము కొరకు VMC నిబంధనల ప్రకారము స్థలము కేటాయించుటకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

124/399- 38వ డివిజన్ స్మశానం వద్ద కర్మ కాండలు జరిపించుటకు అసౌకర్యంగా వున్నది. అక్కడ కర్మల భవనం నిర్మించాలని కోరుతూ, ఓం నమో శివాయ సేవా సమితి వారు సొంత నిధులతో నిర్మించుటకు ముందుకు వచ్చినారు. వారికి స్థలం సరిపడా కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి షేక్ రహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.123, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

125/400- 38వ డివిజన్ కుమ్మరిపాలెం సెంటర్ చాయ్ బిస్కెట్ నుండి D.S.M.C. High School వరకు భారీ వర్షాల కారణంగా నీరు ఎక్కువగా నిలిచి ఉంటున్నాయి. దాని వలన ప్రజలు యిబ్బందిపడుతున్నారు. కావున, D.S.M.C. School నందు కల్వర్టు నిర్మించవలసినదిగా కోరుచున్నాము.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.125, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

126/401- వాంబే కాలనీ 60వ డివిజన్ లో D-Block నందు వి.యం.సి. కళ్యాణ మండపమునకు మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.126, తేది.22-10-2022 నందు మువ్వల వారి వీధి, గంజి యలమందయ్య వీధులలో CC రోడ్ల నిర్మాణమునకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

127/402- 44వ డివిజన్ లోని యద్దనపూడి వారి వీధి, మువ్వలవారి వీధి, గంజి యలమందయ్య వీధులు సి.సి. రోడ్ల నిర్మాణం కోసం శంఖు స్థాపన చేసి రెండు సంవత్సరములు గడుస్తుంది. నిధులు విడుదల కాక, పనులు సగంలోనే నిలిచిపోయాయి. ఈ రోడ్ల నిర్మాణం ప్రస్తుతం సగం వరకు మాత్రమే జరిగి నిధుల లేమితో మిగతాది పూర్తి కాకపోవటంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. నిత్యం రద్దీగా వుండే ఈ రోడ్ల నిర్మాణం అసంపూర్తిగా వుండటంతో కంకర రాళ్ళు పైకి తేలి వాహనదారులు క్రిందపడి ప్రమాదాలకి కూడా గురి అవుతున్నారు.

కావున, నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి ఈ రోడ్ల నిర్మాణానికి నిధులను కేటాయించి యద్దనపూడి వారి వీధి, మువ్వలవారి వీధి, గంజి యలమందయ్య వీధులు సి.సి. రోడ్ల నిర్మాణం పూర్తి చేసి ప్రజల అవస్థలను తీర్చవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.131, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

128/403- 45వ డివిజన్ నందు గల యస్.కె.టి. అపార్ట్ మెంట్స్ ప్రక్కన (సాయి దుర్గ నగర్) ఎదురుగా రోడ్లు లేక స్థానికులు యిబ్బంది పడుచున్నారు. సైడ్ డ్రైన్స్ నిర్మించడం జరిగినది. కావున, త్వరితగతిన రోడ్డు నిర్మించవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గుడివాడ నరేంద్ర రాఘువ, 39వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.132, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

129/404- 39వ డివిజన్ లోని అంబేద్కర్ రోడ్డు నందు వర్షం కురిసినచో D.S.M.C. High School నుండి కుమ్మరిపాలెం సెంటర్ వరకు వర్షపు నీరు నిలచిపోవడం జరుగుచున్నది. కావున, హై స్కూల్ వద్ద నూతన కల్వర్టు నిర్మాణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గుడివాడ నరేంద్ర రాఘువ, 39వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.133, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

130/405- 39వ డివిజన్ లోని కుమ్మరిపాలెం సెంటర్ లోని ముస్లిమ్ స్మశాన వాటికలోనికి రావడానికి ప్రజలు యిబ్బంది పడుచున్నారు. కావున, స్మశానము మధ్యలో మట్టి (సి.సి.) రోడ్డు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గుడివాడ నరేంద్ర రాఘువ, 39వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.134, తేది.22-10-2022 నందు సదరు రోడ్డు నిర్మాణమునకు సంబంధించిన నిధులు విడుదలైన తదుపరి VMC జనరల్ ఫండ్ నకు తిరిగి చెల్లించవలసినదిగా ఆఫీసు వారిని ఆదేశిస్తూ రోడ్డు నిర్మాణమునకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

131/406- 39వ డివిజన్ నందు కొత్తమాసు రాములు వీధి యందు రోడ్డు నిర్మాణం కొరకు ఒకటిన్నర సంవత్సర కాలము క్రితము శంఖుస్థాపన జరిగినది. నిధులు లేక ఆగిపోవడం జరిగినది. కావున, ఆ వీధిని జనరల్ ఫండ్ నిధులతో సి.సి. రోడ్డు గా నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి వలభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.135, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

132/407- అల్లూరి సీతారామ రాజు వంతెన నుంచి మాచవరం డౌన్ వరకు గల కాలువగట్టు రోడ్డు సైడ్ డ్రెయిన్ సరిగ్గా లేకపోవటము వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున సైడ్ డ్రెయిన్ చివరి వరకు మరమ్మత్తులు చేయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి వలభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.136, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

133/408- మాచవరం డౌన్ కుటుంబరావు వీధి రోడ్డు గుంటలు పడి రాకపోకలకు అసౌకర్యంగా వుంది. కావున మరమ్మత్తులు చేయించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి వలభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.137, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

134/409- మాచవరం డౌన్ బుల్లెమ్మ వీధి రోడ్డు గుంటలు పడి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా వుంది. కావున రోడ్డు ప్యాచ్ వర్క్ చేయించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి వలభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.138, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

135/410- మాచవరం డౌన్ కుటుంబరావు వీధిలో వున్న UGD Manhole సరిగ్గా లేకపోవటం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున Manhole మరమ్మత్తులు చేయించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.139, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

136/411- భవానీపురం మసీదు వీధి, ప్రెసిడెంట్ వీధి నుండి హరిజనవాడ వరకు చిన్నపాటి వర్షమునకు రోడ్ల మీద నీరు ఆగడం వలన జలమయం అవుతున్నాయి. రాకపోకలకు యిబ్బందిగా వున్నది. డ్రైనేజీ నీరు రోడ్డు మీదకు రావడం వలన పెద్దలు, పిల్లలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొనుచున్నారు. కావున, కల్వర్ట్ నిర్మించి సమస్య పరిష్కరించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి మైలవరపు రత్న కుమారి, 44వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల కమిటీకి రిఫర్ చేయగా సదరు కమిటీ వారు తీర్మానము నెం.141, తేది.22-10-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

137/412- 44వ డివిజన్ కు సంబంధించి విద్యాధరపురం పార్థసారధి వీధిలో అవుట్ ఫాల్ డ్రైన్ వున్నది. 44వ డివిజన్ లో గల కొండ ప్రాంతపు మురుగు నీరు క్వారీ రోడ్డు, గంజి యలమందయ్య వీధి, మువ్వల వారి వీధి, యద్దనపూడి వారి వీధి మరియు లేబర్ కాలనీ ఏరియాలలోమురుగునీరు, వర్షపు నీరు ఈ అవుట్ ఫాల్ డ్రైన్ లో కలుస్తున్నది. యిది సిల్ట్ తీసి కొన్ని సంవత్సరములు అయినది.

దీనికి కారణము గ్యాస్ కంపెనీ రోడ్డు దగ్గర నుండి లేబర్ కాలనీ సితార సెంటర్ వరకు ఈ అవుట్ ఫాల్ డ్రైన్ కు ఒక వైపు ఆర్.టి.సి. వారి ప్రహరీ గోడ రెండవ వైపు ఇల్లు వున్నవి. మరియు యివి కాక అర్.టి. సి. హాస్పిటల్ దగ్గర సుమారు 500 మీటర్లు కాలువ మీద సిమెంట్ స్లాబ్ వేసి కాలువలు తీయుటకు వీలు లేక వర్షము వచ్చినపుడు రోడ్లు అన్నీ నీటితో మునిగిపోవుచున్నవి. సిల్ట్ తీయుటకు వీలున్నచోట్ల హెల్త్ సెక్షన్ వారు నాలామెన్ మెషిన్ తో సిల్ట్ తీయుచున్నారు. మిగతా చాలా ఏరియా సిల్ట్ తీయుటకు వీలు లేక యిబ్బందిగా వున్నది.

